https://epaper.kalamnigha.in
కలం నిఘా
WWW.KALAMNIGHA.COM.
హైదరాబాద్ : మంగళవారం 5 మార్చి 2024
తెలుగు దినపత్రిక
సంపుటి: 13, సంచిక : 335, పేజీలు : 8, వెల :4/-
Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam

website: www.kalamnigha.com
e-paper: www.kalamnigha.in
ప్రపంచ నలు మూలల్లో
ఇక నుండి ఎక్కడైనా, ఆన్‌లైన్ డిజిటల్ లో
కలం నిఘా ను చదవండి, చదివించండి.
కలం నిఘా

# రామోజీని కలిసిన రేవంత్



అబ్దుల్లాపూర్ మెట్ మార్చ్ 4(నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీకి విచ్చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం రామోజీ

మిగతా 2లో..

# పెద్దన్నలా.. సహకరించండి

## కేంద్రంతో ఘర్షణ పూరిత వైఖరి ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందదు : రేవంత్



కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ మౌనం ఎందుకు

కాళేశ్వరం విచారణపై అనుమానాలు
ఆదిలాబాద్ విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ

- ఆదిలాబాద్‌లో ఏడు వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని
- రాష్ట్రాభివృద్ధికి రేవంత్‌కు సహకరిస్తాం
- పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం
- విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని
- 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారు
- పెండింగ్ లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించండి
- అదిలాబాద్ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్

ఆదిలాబాద్ మార్చి 4(నిఘా న్యూస్) కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ.7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకు పైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో

మిగతా 2లో..





## సమాజం గౌరవించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి



- ఉద్యోగాల కోసం కాదు సమాజం కోసం పనిచేయండి
- పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- నేను కూడా ప్రభుత్వ స్కూల్ నుంచే వచ్చాను
- ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు
- భారీ సభలో అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి




2లో..

# ఎమ్మెల్యేల కారణంగానే ఓడిపోయాం

లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం

# చట్టాలు నేతలకు చుట్టాలు కావు

## చట్టసభ సభ్యుల అవినీతిపై సుప్రీం తీర్పు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్న మోడీ



న్యూఢిల్లీ మార్చి 4(నిఘా న్యూస్) చట్టసభ సభ్యుల అవినీతిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ మేరకు ఆయన తన ఎక్ఖాత ాలో స్పందించారు. 'గౌరవ సుప్రీం కోర్టు అద్భుతమైన తీర్పును ఇచ్చింది. అది భవిష్యత్తులో స్వచ్ఛమైన రాజకీయాలకు కారణమై, వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోస్టుకు సుప్రీం తీర్పునకు సంబంధించిన కథనాన్ని జత చేశారు. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వకూడదని నేడు సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు

మిగతా 2లో..

## యాదాద్రి అదనపు కలెక్టర్ సస్పెన్షన్



2 లో..

## కేఏ పాల్ తో జత కట్టిన బాబూమోహన్

వరంగల్ నుంచి పోటీ చేస్తానని ప్రకటన



2 లో..



# ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి

- ఆంధ్రప్రదేశ కోసమే టిడిపి జనసేన పొత్తు
- అభివృద్ధి ఏదో..దోపిడీ ఏదో గుర్తించండి
- జగన్ పాలనలో అంతా విధ్వంసమే
- వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం
- పెనుకొండ సభలో చంద్రబాబు వెల్లడి

పెనుకొండ మార్చి4(నిఘా న్యూస్) స్వార్థం కోసం తెదేపా జనసేన కలవలేదని ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు కునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా'సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో ఏది దోపిడీనో గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలి. 2014లో ఈ ప్రాంతం ఎలా ఉంది.ఇప్పుడెలా ఉంది? మేం అధికారంలో ఉంటే సాగునీరు, పెట్టుబడులు, ఉపాధి పెరిగేవి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలి. స్కీమ్‌ల్లో కూడా స్కామ్‌లు


మిగతా 2లో..



## చెట్టును ఢీకొన్న కారు ఐదుగురు మృతి

వనపర్తి మార్చి 4(నిఘా న్యూస్) రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను శోకసంద్రంలో ముంచుతున్నాయి. ప్రమాదాల్లో అభం శుభం తెలియని చిన్నారులు కూడా మృత్యువాత చెందుతున్నారు. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట

మిగతా 2లో..



## రెండో దశ మెట్రోకు ముహూర్తం

- ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5. కిలోమీటర్ల మెట్రో
- 8న శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్

హైదరాబాద్ మార్చి 4(నిఘా న్యూస్) మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 8న పాతబస్తీలో రెండో దశకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులు మొదలు పెట్టనున్నారు. సాలార్‌జంగ్

మిగతా 2లో..



## మేడిగడ్డపై హైకోర్టు విచారణ

జ్యుడిషయల్ విచారణ కోరిన ప్రభుత్వం

హైదరాబాద్ మార్చి 4(నిఘా న్యూస్) మేడిగడ్డ బ్యారేజ్ వ్యవహారంపై హైకోర్ట్ లో సోమవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంపై ప్రభుత్వం జుడిషియల్ విచారణ కోరిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని ప్రభుత్వం కోరింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించినట్టు ప్రభుత్వం తెలిపింది. విజిలెన్స్ రిపోర్ట్ తర్వాత ఇంజనీర్లను విధుల నుండి తొలగించినట్లు

మిగతా 2లో..

## ప్రతి హామీని నెరవేరుస్తున్న కాంగ్రెస్

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, మార్చి 4 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దేవరుప్పుల మండల వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 7 2023 నుంచి కొత్తగా పెళ్ళైన వారికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులకే రెండు పథకాలను అమలు చేసిందని,ఫిబ్రవరి 27 మరో రెండు పథకాలను అమలు చేసిందని, మహిళలకు 500లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని,కానీ మన ప్రభుత్వం ఏర్పడి ఇంకా వంద రోజులు కూడా కాలేదు కాబట్టి ఎవరూ కూడా నిరుత్సాహపడకండని,రేషన్ కార్డులు లేని వాళ్ళు అప్లై చేసుకుంటే వెరిఫికేషన్ చేసి త్వరగా రేషన్ కార్డులు వచ్చేటట్లు చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నేరవేస్తుందని అన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: దేగల



**వలిగొండ, మార్చి 4 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటివరకు నాలుగు హామీలు అమలు చేసిందని ఐదో హామీకీ శ్రీకారం చుట్టి అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందు కెళ్తున్నదని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడములో కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అయన తెలిపారు. రానున్న ఎన్నికలో మెజార్టీ ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటున్నదని దీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ రాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హైమద్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల స్వామి యూత్ అధ్యక్షులు జక్కా జంగారెడ్డి గంగపురం దైవాదినం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంను కలిసిన తూము వినయ్ కుమార్



**కూకట్ పల్లి, మార్చి 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లోనీ వారి కార్యాలయంలో శాలువాతో సత్కరించి పూల బొకేను ఇచ్చి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఓబిసి వర్కింగ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వీరితో పాటు జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్, బల్కంపేట్ ఎల్లమ్మ దేవాలయం సందర్శించి అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలను చేసి ఆ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని తదుపరి కార్యాచరణను మొదలు పెట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పున్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేషనల్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపు రాబోయే ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నియోజక వర్గాలలో డివిజన్ వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని వారు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొన్నారు.

## వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తవ్వాలి

### కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**హయత్ నగర్, మార్చ్ 4 (నిఘా న్యూస్):** హయత్ నగర్ డివిజన్ పరిధి శారదా నగర్ లో కార్పొరేటర్ పర్యటన. కాలనీ కమ్యూనిటి భవన నిర్మాణ పనుల పరిశీలన. 90 లక్షల వ్యయంతో చేపడుతున్న శారదా నగర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులను పరిశీలించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ మహా నగరానికి అతి చేరువగా డివిజన్ పరిధిలో దినదినం నూతన నిర్మాణాలు కోన సాగుతున్నా యన్నారు. అవసరాలకు అనుగుణంగా కాలనీలలో ప్రజలు అభివృద్ధిని కోరుతున్నారని డివిజన్ లోని ప్రజల ఆకాక్షలను దృష్టిలో పెట్టుకొని నిరంతరం జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ విద్యుత్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నానన్నారు. సమస్యల పరిష్కారానికి హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని నిత్యం అందుబాలో ఉంటానని త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను కోరిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి. కార్యక్రమంలో ఏఈ చంద్ర శేఖర్ వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న.. ప్రత్తిపాడులో చంద్ర బాబు బహిరంగ సభ




**గోకవరం, మార్చి 4 (నిఘా న్యూస్):** ఇర్రిపాక శివాలయం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మానవ ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించ గలమని నిరూపించిన కార్యక్రమమే ఈ మహా రుద్రాభిషేకమని అన్నారు. ఈనెల తొమ్మిదో తేదీ ప్రత్తిపాడు లో టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం, మండలాల నుంచి 20 వేల మంది టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలిరావాలని అన్నారు. తొమ్మిదో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సోమవరం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకోవాలని అక్కడ నుండి బయలుదేరి ప్రత్తిపాడు బహిరంగ సభకు వెళ్లాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ కూడా జనసేన కార్యకర్తలను స్వయంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్లి పిలిచి మోటార్ సైకిల్లు ఆటోలు ద్వారా బయలుదేరి బహిరంగ సభకు రావాలని అన్నారు. ఈనెల 12వ తేదీ నుండి నియోజవర్గంలోని 12 కస్టర్ల లోని 12 సభలు ఏర్పాటు చేస్తామని ముందుగా 12వ తేదీ నరేంద్ర పట్నంలో సభ ఉంటుందని నెహ్రూ అన్నారు. గోకవరం మండలం టిడిపి యువనేత దాసరి తరుణ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. జనసేన నాయకులు పలువురు జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, ఎంపీపీలు జడ్పిటిసిలు, ప్రధాన కార్యదర్శులు, వార్డ్ మెంబర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జ్ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ లో గిరిజనులకు అన్యాయం

### జీవో నెంబర్ 3ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలి



**చింతూరు, మార్చి 4 (నిఘా న్యూస్):** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 6100 టీచర్ పోస్టులు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో గిరిజన నిరుద్యోగులకి తీవ్ర అన్యాయం జరిగిందని. గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ వద్ద ధర్నా కార్యక్రమంలో ఆదివాసి ప్రజా ప్రతినిధులు పూనెం ప్రదీప్ కుమార్ వేక రాజ్ కుమార్ మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలను ఆదివాసులకి ఇవ్వాలని జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జనరల్ డిఎస్సి నోటిఫికేషన్ లో షెడ్యూల్ ఏరియాలో 517 ఉపాధ్యాయ పోస్టులను నోటిపై 38 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఆదివాసీలకు కేటాయించడం చాలా దారుణం అన్నారు. 1/70 చట్టం ఏజెన్సీలో ఉల్లంఘటనకు గురవుతుందని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 ను చట్టబద్ధత కోసం ఆర్డినెన్స్ తీసుకుని రావాలని కోరారు. అనంతరం ఆందోళన కార్యక్రమం వద్ద పిఓ వస్తే పీఓకి వినతి పత్రం అందజేశారు. అనంతరం పిఓ మాట్లాడుతూ ప్రభుత్వానికి లెటర్ రూపంలో నేను తెలియజేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన సంఘం చింతూరు మండల అధ్యక్షులు పాంద్రు నాగార్జున మాట్లాడుతూ గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9వ తేదీ నాటికి ఆర్డినెన్స్ జారీ చేయకుంటే ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా మన్యం బంద్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బోరయ్య కారం బాబురావు పాంద్రం లక్ష్మణరావు మీనా దిలీప్ లక్ష్మణ్ రాజయ్య సుందరయ్య. కోటి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# రెండవ రోజు పల్స్ పోలియో



**గోకవరం, మార్చి 4 (నిఘా న్యూస్):** పల్స్ పోలియో కార్యక్రమంలో రెండవ రోజు గోకవరం మండలంలోని ఇంటింటికీ బృందాలు తిరిగి పోలియో చుక్కలు వేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో ప్రోగ్రాంస్టేట్ నోడల్ ఆఫీసర్ డా. నిర్మలాగ్లోరి"పలు ప్రాంతాలను సందర్శించారు. గోకవరంలో ఎంపికచేసిన రూట్ నంబర్ 4 లో కొత్తపల్లి గ్రామము లో ఇంటింటికి మార్కింగ్ చేసే విధానము,మొబైల్ పోలియో బృందాన్ని తనిఖీచేశారు. కొత్తపల్లిపి. హెచ్.సి వైద్యాధికారి డా. నిఖిత ఆరోగ్య విస్తరణాధికారి డి.ఏన్ మూర్తి ప్రత్యేక అధికారితో కొత్తపల్లి గ్రామంలో పి. హెచ్.సి ప్రాంతము లోనున్న గృహాలను మార్కింగ్ విధానాన్ని ఎంతమంది పిల్లలకుచుక్కలువేశారువంటిఅంశాలను చూపించారు. అక్కడ బృందము పనితీరు సంతృప్తి గవున్నదని ఆమె తెలిపారు. అనంతరం గోకవరం శివారు ప్రాంతాలలో అనగా ఇటుక బట్టిలు, కోళ్ళ ఫారాలలో సంచార జాతులు నివసించే ప్రాంతాలలో పోలియో చుక్కలు వేస్తున్న మొబైల్ బృందాన్ని తనిఖీ చేసి బృంద సభ్యులైన పవన్,రమణ సేవలను అభినందించారు. సుదూర ప్రాంతాల్లో ఇటుక బట్టిలలో పిల్లలను విడవకుండా పోలియో చుక్కలు వేయడం వీరికి సేవలందించడం చాలా సంతృప్తికరంగా ఉన్నదన్నారు. రెండవరోజు పల్స్ పోలియో కార్యక్రమంలో 189మందిచుక్కలుపొంది6,407మందిఅనగా99.9 శాతము ఇంతవరకు లబ్ది పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డి.ఏ. హెచ్.ఓ ఆఫీస్ ఎమ్.పి. హెచ్.ఈ.ఓ బాపిరాజు, కొత్తపల్లి పి. హెచ్.సి ఆరోగ్య విస్తరణాధికారి డి.ఏన్. మూర్తి, హెల్త్ అసిస్టెంట్లు ఎమ్. శ్రీనివాస్, జి. పవన్, జి.వి. రమణ, ఏ.ఎన్.ఎమ్. ప్రేమమ్మ ఆశాలు సత్య పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లు మళ్లీ తెరుస్తాం



**గోకవరం, మార్చి 4 (నిఘా న్యూస్):** స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ వారం గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ కుంచే సత్తిబాబు జ్ఞాపకార్థం కుమారుడు గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచే రాజా ఆర్థిక సహాయంతో ఈ వారం అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. ఆయనే స్వయంగా పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో 13 నెలలుగా దాతల సహకారంతో పేదలకు ఉచితంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించడం ఒక గొప్ప కార్యక్రమం అని ఈ కార్యక్రమంలో భాగస్వామి అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రేపు రాబోయే రోజుల్లో టిడిపి జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ అన్న క్యాంటీన్ తెచ్చుకుని పేదలకు ఐదు రూపాయలకే అన్నం అందించడం జరుగుతుందని ప్రతి మండలంలో కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా వచ్చే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, సూరంపాలెం బాలు, కుంచే రామకృష్ణ, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం దేగల సత్తిబాబు బద్ది సురేష్, నేదూరి గణేష్ కొండ్రోతు శ్రీను సంగిరెడ్డి రమేష్, తుమ్మల కిషోర్, కుప్ప తాతారావు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఈ వి ఎం గోదాంను సోమవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ కు మిత్తల్ పరిశీలించారు. అనంతరం మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు.

*-నారాయణపేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్):*

## ఘనంగా యంగ్ ఇన్నోవేటీవ్ ఛాలెంజ్



**కూకట్ పల్లి, మార్చి 4 (నిఘా న్యూస్):** పేద పిల్లలకు అండగా నిలుస్తూ, సమాజ సేవే ధ్యేయంగా పనిచేస్తున్న యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్జీవో నిర్వహిస్తున్న ట్రయిల్ బేజర్ కమ్యూనిటీ ల్యాబ్ ఎల్లమ్మ బండ లో యంగ్ ఇనోవేటివ్ ఛాలెంజ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఛాలెంజ్ లో గోల్కొండ జిహెచ్ఎస్తెలుగుమీడియం,జెడ్పిహెచ్ఎస్శంషీగూడ పాఠశాలలనుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. ఆవిష్కరణలను కమ్యూనిటీ సభ్యులు సందర్శించి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మంచి ప్రతిభ కనబరిచిన గ్రూప్ లకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గోల్కొండ జిహెచ్ఎస్ స్కూల్ స్మార్ట్ టాయిలెట్ సిస్టం. రెండవ బహుమతి జెడ్పిహెచ్ఎస్ శంషాగూడ స్మార్ట్ వాటర్ హీటర్ సిస్టం. మూడవ బహుమతి గోల్కొండ జిహెచ్ఎస్ స్కూల్ స్మార్ట్ బ్లైండ్ గ్లాసెస్. నాలుగవ బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ శంసిగూడ ఫ్లడింగ్ ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ పాల్గొన్న విద్యార్థులందరికీ షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ సిబ్బంది మేనేజర్ రాములు, అసోసియేట్ ప్రశాంత్ ప్రాజెక్టు లీడ్ రమేష్, రాజేష్, శ్రీపతి, మాధవి హరీష్,కృష్ణ,సంపతి పవన్ ఇంక్విలాబ్ సిబ్బంది, హరీష్ శ్రవణ్, వివేక్ పాల్గొన్నారు.

## దేవరుప్పలలో కాంగ్రెస్ నేత మృతి



**దేవరుప్పుల, మార్చి 4 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల సోమయ్య సోమవారం మృతి చెందారు. సోమయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డి రాజుల రమేష్, ఈదునూరి రామచంద్రారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,బోనగిరి యాకయ్య,పల్లపు రవి,తోటకూరి రమేష్, చిలుకూరి చంద్రమౌళి, కొంగ అశోక్,రాసాల మల్లయ్య, ఉప్పుల యాదగిరి, చింత ఎల్లయ్య,ఉప్పుల కొండయ్య, కారుపోతుల యాకన్న, సురేష్, ఉప్పుల ప్రకాష్,ఉప్పుల నర్సయ్య,జోగు పిచ్చయ్య, జోగు యాదగిరి,ఉప్పుల మహేష్,ఉప్పుల రాములు, చింత కిరణ్, ఉప్పుల బాబు, చింత బాబు,ఉప్పుల అనిల్ యాకన్న,తదితరులున్నారు.

## ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

### గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ సురేష్ నాయక్



**పాలేరు, మార్చి 4 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, జర్నలి స్టులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొని తమ జీవితాన్ని నాశనం చేసుకున్నామని కేసులు ఎదుర్కొంటూ ఉద్యమంలో పాల్గొని ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలామని త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లను ఉద్యమకారులకు, అలాగే అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులకు కూడాఇండ్లను మంజూరు చేయాలనీ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించే విందంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

## ఘనంగా బత్తుల జన్మదిన వేడుకలు



**కోరుకొండ, మార్చి 4 (నిఘా న్యూస్):** టిడిపి జనసేన రాజానగరం అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ జన్మదిన వేడుకలు జన సైనికులు వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. రెండు పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బలరామకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి తో పాటు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేతలు

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను: ఎమ్మెల్యే యశస్విని



**దేవురుప్పల, మార్చి 4 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన (వై) తొర్రురు కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఏసీఎస్ చైర్మన్ మైసి రెడ్డి, వైస్ చైర్మన్ రాందాస్, డైరెక్టర్లు దామర అంజయ్య, పులి ప్రభాకర్ గౌడ్, ముస్కు కేశవ రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఆవిర్భవించిందని,రాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్ష పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సమాధానం ఇవ్వండి అండగా మేము ఉంటామని, పార్టీ పటిష్ఠత కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని, అధైర్యపడొద్దు అండగా నేను ఉంటానని, తెలంగాణ రాష్ట్రంలో,పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురులేని పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించిందని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రధాన ఎజెండాగా సిఎం రేవంత్ రెడ్డి గారు ముందుకువెళ్తున్నారని, అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే కమిటీల నియామకం జరుగుతుందని,పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని,సోషల్ మీడియాలో ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు బోబ్బాల రమణారెడ్డి ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లోనూ అక్రమ లేఅవుట్లు

### హుజురాబాద్ లో రియల్ మాఫియా వీరంగం

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**హుజూరాబాద్, మార్చ్ 4 (నిఘా న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో రియల్ ఎస్టేట్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంతో పాటు హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా డిటిసిపి అప్రూవల్ లేకుండా ఇష్టానుసారంగా లేఅవుట్లు వేస్తూ ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేయడం జరిగిందని. హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో యదేచ్ఛగా ప్రభుత్వ చెరువులను కబ్జా చేసి ఇష్టాను సారంగా లేఅవుట్లు నిర్మించాలని అదేవిధంగా హుజురాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి నాలా కన్వర్షన్ లేకుండా డిటిసిపి అప్రూవల్ లేకుండా వ్యవసాయ భూములను ఫ్లాట్లుగా మార్చడంతో పేద మధ్యతరగతి వర్గాలు కొనుగోలు చేస్తే ఇబ్బందుల పాలు అవుతారని ఆర్థికంగా నష్టపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువస్తూ వెంటనే అక్రమ వెంచర్లను నిలిపివేసి అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దీనిపైన స్పందించిన కలెక్టర్ పమేలా సత్పతీ, సంబంధిత శాఖ అధికారులను వెంటనే విచారణ చేసి రిపోర్ట్స్ సబ్మిట్ చేయాలని ఆదేశించారు.

# ఆరోగ్యవంతమైన జీవితానికి.. గ్రామంలో ఆటస్థలం అవసరం

### కబడ్డీ పోటీలను ప్రారంభించిన బుసిరెడ్డి



**నాగార్జునసాగర్, మార్చ్ 4 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బీసీ గురుకుల పాఠశాలలో నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర బాలుర సీనియర్ 70వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలను ప్రారంభించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. అనంతరం ఎన్.సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారత దనంతరం ఆయా జిల్లాల వారీగా నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ను తిలకించి, కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు.అసోసియేషన్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. కబడ్డీ క్రీడా పోటీల సందర్భంగా బుసిరెడ్డి పాండు రంగారెడ్డి గారు మాట్లాడుతూ ఆరోగ్యంతమైన సమాజాన్ని నిర్మించాలంటే మైదానం ఒక ఆటస్థలం అని ఇక్కడ నుంచే అన్నీ ఆటలు ప్రారంభమవుతాయని మరియు క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీర దారుధ్యం కలుగుతుందని అన్నారు. క్రీడలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు భూలోక రావు, కార్యదర్శి కర్తయ్య, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ ఎంపిపి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,షేక్ ముస్తాఫ,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గౌరు శ్రీనాథ్, శ్రీధర్ రెడ్డి, కోడుమూరి నారాయణ రెడ్డి, గడ్డం సజ్జన్,అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, మల్లిఖార్జున చారి, రమేష్ చారి, పాతనబోయిన కోటేష్,బీరెల్లి శ్రీధర్ రెడ్డి,వివిధ జిల్లాల నుండి వచ్చిన కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు, మేనేజర్స్,కోచ్ లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ అక్రమణలను తొలగించండి

### ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన కాలనీ వాసులు




**గోల్నాక, మార్చి 4 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ కాలనీకి వెళ్లే రెండు దారుల్లో దేవి డ్రై క్లీనర్స్ షాపు వద్ద, ఓంకార్ టెంట్ హౌస్ ముందు రోడ్డును, ఫుట్ పాత్ ను పూర్తిగా ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నారని, దీనివల్ల పాదచారులు, వాహన దార్ల రాక పోకలకు ఇబ్బంది అవుతుందని ఆ ఆక్రమణలను వెంటనే తొలగించాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం అబిడ్స్ లోని జిహెచ్ఎంసి సర్కిల్ -16 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సభ్యులు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణులకు అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ రెండు దుకాణాల ముందు ఫుట్ పాత్ ను పూర్తిగా ఆక్రమించు కోవడం కాకుండా సామాగ్రి రోడ్డుపై పెడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. దీనివల్ల కాలనీకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది అవుతుందని, ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

# కూతురు జ్ఞాపకార్థం.. విద్యార్థులకు విందు భోజనం

### కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు



**పాలకుర్తి, మార్చి 4 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూర్ ఇంగ్లీష్ ప్రాథమిక పాఠశాల లో 5 వ తరగతి వరకు విద్యను అభ్యసించి. ఉన్నత పాఠశాల విస్నూర్లో 9వ తరగతి చదువుకుంటుం డగానే విధి వారి ఇంట విషాదాన్ని మిగిల్చింది. అల్లారుముద్దుగా పెంచుకున్న ఆ తల్లిదండ్రులకు తీరనీ దుఃఖాన్ని మిగిల్చింది, వివరాల్లోకి వెళితే" విస్నూర్ గ్రామ వాస్తవ్యడు బాలగాని కుమార్ స్వరూప కు ఒక్కగానొక్క కూతురు బాలగాని వర్ష గత సంవత్సరం ఉన్నత పాఠశాల విస్నూర్ లో 9వ తరగతి చదువు కుంటుండగా అకాల మరణం చెందింది, ఆడి పాడే అమ్మాయి చదువులో ఆటల్లో పాటల్లో సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొనే వర్ష ఒక్కసారిగా తల్లిదండ్రులకు దూరం అయ్యేసరికి ఆ కుటుంభం తీరని దుఃఖసాగరం లో మునిగిపోయింది. నేడు చిన్నారి బాలగాని వర్ష 15 వ జన్మదినం పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల విస్నూర్ విద్యార్థులకు ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన కూతురు జన్మదినం సందర్భంగా చికెన్ తో విందు భోజనం ఏర్పాటు చేశారు. వర్ష తల్లిదండ్రులు, ఈ సందర్భంగా కూతురు జన్మదినం రోజును తలుచుకుని కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు. ఈ సందర్భం గా చిన్నతనంలోనే మృత్యువుతో పోరాడి దూరమైన చిన్నారి వర్షకు శ్రద్ధాంజలి ఘటించారు, తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కుమార్ కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు.

## పని చేసే వారిని ప్రజలు మరువరు: జడ్పిటిసి



**గోకవరం, మార్చి 4 (నిఘా న్యూస్):** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగుల సేవలు ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పిటిసి దాసరి శ్రీ రంగా రమేష్ అన్నారు. సోమవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛందంగా పదవి విరమణ చేసిన ఎంపీడీవో కే.వసంత పదవీ విరమణ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఎటువంటి రిమార్కులు లేకుండా పారదర్శకంగా పనిచేసిన ఎంపీడీవో వసంత సేవలు మరువ రావని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వసంతను ఎంపీపీ శ్రీవల్లి, వీరబాబు జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ దుస్సాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు సొసైటీ చైర్పర్సన్ దాసరి చిన్నబాబు ఈ ఓ పి ఆర్ డి రాజేశ్వరరావు గోకవరం సెక్రటరీ టాంకాల శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం అప్పలరాజు సీనియర్ వైసిపి నాయకులు సుంకర రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు

### దేవరుప్పుల సీఐ మహేందర్ రెడ్డి



**దేవరుప్పుల, మార్చి 4 (నిఘా న్యూస్):** దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో సిఐ మహేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీట్స్, పలు కేసులకు సంబంధించిన లిస్టులు తనిఖీ చేసి వారిపై నిఘా ఉంచాలి, అన్నారు. కమ్యూనిటీ పోలింగ్ లో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ప్రజల ఫిర్యాదులో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. సీసీ ఎన్ టీ ఎస్ అప్లికేషన్లో ఎప్పటికప్పుడు డేటా నమోదు చేయాలని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు,సిబ్బంది,సమయపాలన పాటించాలన్నారు. బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో మల్లన్న కళ్యాణం



**మేడ్చల్, మార్చి 4 (నిఘా న్యూస్):** భక్తుల కోరికలు తీర్చే గౌడవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి మల్లికార్జున స్వామికి యాదవ సంగం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. అనంతరం అగ్ని గుండాలు, స్వామి వారికి బోనాలు సమర్పించుట వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న మల్లారెడ్డి మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారంగా పిలుచుకునే మల్లన్న స్వామి జాతరలో పాల్గొనడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ లు సురేందర్ ముదిరాజ్, జగన్ రెడ్డి, నాయకులు తోటకూర జంగయ్య యాదవ్, దయానంద్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, గోమారం రమణారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టుపై నుండి జారిపడ్డ వ్యక్తి మృతి



**చంద్రగిరి, మార్చి 4 (నిఘా న్యూస్):** పాకాల మండలం మొగరాల పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన వెంకటరమణ నాయుడు కొబ్బరి తోటలో కొబ్బరి చెట్టుని సోమవారం ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ క్రింద పడ్డాడు. ఇతను బయట నుంచి వచ్చి కొబ్బరికాయలు కొనుక్కొని వ్యాపారం చేసేవాడని స్థానికులు తెలిపారు. కొబ్బరి చెట్టు మీద నుంచి కిందపడి తలకు గాయమైంది, ఇతన్ని దామలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా మార్గ మధ్యంలోనే చనిపోయాడని డాక్టర్లు పరీక్షించి నిర్ధారించినారు. చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 55 సంవత్సరాలు ఉంటుందని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాగు తాగు నీటిని అందజేస్తాను

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, మార్చి 4 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం చిత్తాపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో కలిసి గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మాణముకు నిధులు కేటాయించాలని కోరగా వారు స్పందిస్తూ బడ్జెట్ నిధులు కేటాయించగానే, అంబేద్కర్ భవనం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి సంబంధించిన సాగునీటి సౌకర్యం కొరకు భీమ లింగం కాల్వ పొడిగింపులో చిత్తాపురం వరకు కాల్వ మరమ్మతులు చేయించాలని, ఎండా కాలంలో తాగునీటి ఎద్దడి ఉన్నందున ప్రత్యేక బోరు వేయించాలని కోరగా వారు స్పందిస్తూ తక్షణమే గ్రామంలో బోరు వేయించి తాగునీటి ఎద్దడి తీరుస్తానని సాగునీరు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీసరి వెంకటరెడ్డి చేగురు మచ్చగిరి ఆరూరు నరసింహ కందాటి సోమిరెడ్డి బోడ విజయ్ కుమార్ వల్లమాల అంజయ్య వల్లమాల కుమార్ లింగస్వామి రాములు ధర్మయ్య యాదయ్య దాసు పీసరి ఉప్పల్ రెడ్డి అరూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంనారాయణకు కూనంనేని, నందిని పరామర్శ



**ఖమ్మం, మార్చి 4 (నిఘా న్యూస్):** టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు. కాంగ్రెస్ నేత మల్లు నందిని పరామర్శించారు. ఇటీవల రాంనారాయణ గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని రాంనారాయణ ఇంటికి కూనంనేని సాంబశివరావు, మల్లు నందిని వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జికేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వై. మాధవరావు. చెరుకుపల్లి శ్రీనివాస్ జనార్ధనాచారి, కళ్యాణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 9న.. మేడ్చల్ కు రేవంత్ రెడ్డి



**మేడ్చల్, మార్చి 4 (నిఘా న్యూస్):** ఈ నెల 9 న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కండ్లకోయలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఐటీ కారిడార్ సభకు సంబంధించిన స్థలాన్ని సోమవారం నాడు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోష్ణ శివ రెడ్డి, సరిత వెంకటేష,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## రామగుండం ఎన్టీపీసీ రెండో యూనిట్ ప్రారంభం

### ప్రధాని నరేంద్ర మోడీ



**గోదావరిఖని, మార్చి 4 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదేళ్లు అయ్యిందని. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ప్రధాని మోడీ ఏడు వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీ రెండో యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగా సభలో మోడీ మాట్లాడుతూ రామగుండం ఎన్టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించాం. ఎన్టీపీసీ రెండో యూనిట్ 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం కృషి చేస్తోందని అన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు.

## నేడు విశాఖకు రానున్న జగన్



**విశాఖపట్నం, మార్చి 4 (నిఘా న్యూస్):** సీఎం జగన్ మంగళవారం విశాఖలో పర్యటించ నున్నారు. తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి విశాఖ చేరుకుంటారు. విశాఖ ర్యాడిసన్ బ్లూ రిసార్ట్స్ లో జరిగే విజన్ వియ్యం పాలెం లోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుని స్కిల్ డెవలప్మెంట్ సీడాప్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో సమావేశం అవుతారు. విశాఖ సదస్సులో వివిధ రంగాల వాణిజ్య పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతారు.



బాలాపూర్ గ్రామంలోని షెడ్యూల్డ్ క్యాస్ట్ నైట్ ప్రొటెక్షన్ సొసైటీ (ఎస్.సి.ఆర్.పి.ఎస్) అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.రఘు, 15వ వార్డ్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ లకు మాలల స్మశాన వాటిక కనీస వసతులు కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుండె నాగర్జున బాబు, మర్రి చంద్రశేఖర్, కారగారి అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

*-బాలాపూర్ మార్చి 4 (నిఘా న్యూస్):*

## వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

### హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, మార్చి 4 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం లోని రావల్కోల్, గౌడవెల్లి గ్రామాలలో జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జాతర ఉత్సవాలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సై పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం

### కేసు నమోదు చేసిన పోలీసులు



**అడ్డగూడూరు, మార్చి 4 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలానికి చెందిన గూడెపు పరమేష్ తండ్రి ఎల్లయ్య అనే వ్యక్తి అడ్డగూడూరు ఎస్సై నాగరాజు పైన దురుద్దేశంతో అసత్య, నిరాధార ఆరోపణలు సృష్టించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసినందున అట్టి వ్యక్తి పైన కోర్ట్ గైడ్ లైన్స్ ప్రకారం కేసు నమోదు చేశారు. అడ్డగూడూరు ఎస్ఐ డి నాగరాజు మాట్లాడుతూ ఈ విధంగా ఎవరిని అయినా బెదిరించిన లేదా రిపోర్టర్ ని అని చెప్పుకొని ఇతరులను బెదిరించే విధంగా అక్రమాలకు పాల్పడినట్టు అయితే అట్టి వ్యక్తులపైన చట్టపరంగా ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**గోదావరిఖని, మార్చి 4 (నిఘా న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాల మేరకు రాత్రి సమయంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పిడియస్ బియ్యన్ని అక్రమ రవాణా చేస్తున్నరనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది శ్రీనివాస్, ప్రకాష్, అఖిల్లొద్దిన్, మల్లేష్ తనిఖీలు చేపట్టారు. స్థానిక కళ్యాణ్ నగర్ వద్ద టాటా ఏసీఈ ట్రాలీని ఆపి తనిఖీ చేయగా బ్యాగ్ లలో నింపి ఉన్న పిడియస్ రైస్ సుమారు 25 క్వింటాళ్ల గుర్తించి వాటిని స్వాధీన పరుచుకున్నారు. ట్రాలీలో ఉన్న మంచిర్యాలకు చెందిన చింతల రాజేందర్, చిప్పకుర్తి ప్రవీణ్ లను అదుపులోకి తీసుకోని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## రామగుండంలో శానిటేషన్ డ్రైవ్



**గోదావరిఖని, మార్చి 4 (నిఘా న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుట స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు జెసిబి యంత్రం, అదనపు సిబ్బంది సేవలను ఉపయోగించుకొని ఎల్లప్పుడూ రద్దీగా ఉండే మున్సిపల్ ఆఫీసు టి జంక్షన్ నుండి బస్ స్టాండ్ వరకు చెత్తా చెదారం తొలగించడంతో పాటు రోడు ప్రక్కన బండ రాళ్ళను తొలగించి ఎత్తు పల్లాలను చదును చేశారు. పారిశుద్ధ్య సేవకులకే చెత్త ఇవ్వాలని రోడ్డు ప్రక్కన ఫలహార శాలలు, టీ స్టాల్ తదితర దుకాణ దారులకు అవగాహన కల్పించారు. అవసరమైన పక్షంలో ఉపయోగించ డానికి స్థానిక పారిశుద్ధ్య సేవకుల ఫోన్ నెంబర్ ముద్రించిన కరపత్రం వారికి అంద జేశారు. ఇక నుండి చెత్త బయట పడ వేసిన వారికి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

# కీసర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**కీసర, మార్చి 4 (నిఘా న్యూస్):** కీసర రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసర గుట్టకు వెళ్ళిన కలెక్టర్ గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, డిసిపి పద్మజ, ఎంఎల్ ఏ మల్లారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈవో నరేందర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి



ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జెట్ పీటీసీలు, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థిగా నామ

### ఖమ్మం జిల్లా నేతల సమావేశంలో ప్రకటించిన కేసీఆర్



**ఖమ్మం, మార్చి 4 (నిఘా న్యూస్):** అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీతో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు. ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. నామ అయితేనే అందర్నీ కలుపుకు పోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు. నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షధ్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు.

# ఈనెల 7న సిరిసిల్లకు రేవంత్

### డీపీఓ భవనం ప్రారంభానికి ఏర్పాట్లు

**వేములవాడ, మార్చి 4 (నిఘా న్యూస్):** ఈ నెల 7వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) భవనం ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలోని డీ.పీ.ఓ భవనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం పరిశీలించారు. సిఎం.పర్యటన నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. సి ఎం పర్యటించే ప్రదేశాల చుట్టూ మొత్తం పచ్చదనంతో, అనవసరపు చెట్ల పొదలను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులకు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఆనంతరం సిరిసిల్ల లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించి, అక్కడ చేపట్టాల్సిన పనులపై జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంకు సూచించారు. అలాగే అపెరల్ పార్క్ లో పారిశ్రామిక వేత్తలకు కేటాయించనున్న షెడ్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలో జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న



సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే రగుడు సమీపంలోని తాటి వనాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, అగ్నిమాపక అధికారి వెంకన్న, డీఆర్డీఓ శేషాద్రి, ఏడీ మైన్స్ రఘుబాబు, డీఎస్పీలు భీం శర్మ, నాగేంద్రచారి, టెక్స్టైల్ ఏడీ సాగర్, డీటీసీపీఓ అన్సారీ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ క్రీడా కారిణికి ఆర్థిక సాయం

**ఏటూరు, నాగారం మార్చి 4 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం గోగుపల్లి గ్రామానికి చెందిన సకినాల సమ్మయ్య - శ్రీలతల కుమార్తె భవిల్య ఇటీవల 23 ఫిబ్రవరి నుండి 25 ఫిబ్రవరి 2024 వరకు బీహార్, పాట్నాలో జరిగిన సాఫ్ట్ బాల్ నేషనల్ మహిళ జూనియర్ క్రీడలలో ప్రథమ బహుమతి గెలుపొంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకోవడం జరిగింది.కాగా సోమవారం మంత్రి సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య సకినాల భవిల్యను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం రఘు, వెంకన్నలు మాట్లాడుతూ భవిల్య భవిష్యత్తులో క్రీడారంగంలో అత్యున్నత శిఖర స్థాయికి ఎదిగి పేరుప్రతిష్టలు గాంచాలని కోరి ఆర్థిక సాయం అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంల జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, అధికార ప్రతినిధి లాలయ్య బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, పాక్స్



వైస్ చైర్మన్ మండల ఉపాధ్యక్షులు చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాలచిన్న ఎల్లయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య జిల్లా కిసాన్ కార్యదర్శి ప్రసాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, జిల్లా కిసాన్ కార్యదర్శి రాంబాబు మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ మండల సహాయ కార్యదర్శి రమేష్,తాజుద్దీన్ పెద్ది రాజ్ కుమార్ నరేందర్, జాడి సత్యనారాయణ, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుగూడెంలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

**అడ్డగూడూరు, మార్చి 4 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బొడ్డుగూడెంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి, మండల నోడల్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించడం జరిగింది. తదనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులకు జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఇటీవల పదవి విరమణ పొందిన పాఠశాల



ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పొట్టేపాక బాలరాజుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దునుక సోమేశ్వర్ ఉపాధ్యాయులు కోక వేణు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడం ఎంతో ఆకట్టుకుందని ఉపాధ్యాయులుగా ఒకరోజు వ్యవహరించడం పట్ల ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి కలిగే అవకాశం ఉందని ఉపాధ్యాయుల కష్ట సుఖాలను కూడా విద్యార్థులు తెలుసుకొనే వీలు కలుగుతుందని అన్నారు. విద్యార్థులంతా మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు.

## పనిచేంవ వారికి పార్టీలో సముచిత స్థానం

### గృహ సారథులు బూత్ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే రాజా



**కోరుకొండ, మార్చి 4 (నిఘా న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఓటు ఎంతో కీలకమని అందరికి సమిష్టి కృషితో రాజానగరం నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగరవేద్దామని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి పేర్కొన్నారు. సోమవారం కోరుకొండ ఎమ్మెల్యే కార్యాలయం నందు గృహ సారుధులు,బూత్ కన్వీనర్లు నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని రానున్న సార్వత్రికి ఎన్నికలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నేడు రాజానగరం నియోజవర్గంలో మనం అందించిన సంక్షేమం, అభివృద్ధే కార్యక్రమాలు మన గెలుపుకు బాటలు వేస్తాయన్నారు. బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక అంగుళం భూమి కూడా పేద ప్రజలకు కేటాయించలేదని నేడు మన ప్రభుత్వంలో మన నియోజకవర్గంలో సుమారు 20వేల 182 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక మరో లక్ష 80 వేల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం సమకూర్చడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన శిబిరం కార్యక్రమం మున్నాళ్ల ముచ్చటగా మిగిలిందన్నారు.

## ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### మహిళా దినోత్సవ వేడుకల్లో సిడిపిఓ హేమలత



**ఏటూరు నాగారం, మార్చి 4 (నిఘా న్యూస్):** మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం అల్లం వారి ఘనపురం అంగన్వాడి కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఏటూరు నాగారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమలత హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించినటువంటి సదుపాయాలు108, 104, 181 లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, గుత్తి కోయలు స్త్రీలు గూడాలలో ఇంటి వద్ద ప్రసవాలు కావడం ప్రమాదకరమని వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యుల పర్యవేక్షణలో డెలివరీ కావడం తల్లి బిడ్డకు రక్షణ అని తెలిపారు. అంతేకాకుండా మహిళలు చట్టాలు హక్కులను పూర్తిగా అవగాహన చేసుకోవడం మంచిదని, మహిళలపై పెట్టుబడి పురోగతిని పెంచుతుందని వివరిస్తూ పోషకాహారం లోపం ఉన్న చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లను అందజేయడం జరిగిందని హేమలత అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్వ వి. శ్రీవిద్య, అంగన్వాడి టీచర్లు జి. గంగమ్మ, శారద, రజిత, జయలక్ష్మి గ్రామ మహిళలు పాల్గొన్నారు.


## పోలియో చుక్కలు తప్పనిసరి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్



**పెబ్బేరు, మార్చి 4 (నిఘా న్యూస్):** చిన్నారికి పోలియో చుక్కలు వేయించి జీవితానికి వెలుగునివ్వాలని హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ అన్నారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని రాంపురం గ్రామంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన చిన్నారి నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, మార్చి 4 (నిఘా న్యూస్):** పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే ఇకపై జరిమానాలు, కేసులు విధిస్తామని సోమవారం పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశాల మేరకు ఆయన తన సిబ్బందితో ట్రాఫిక్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఇకపై ట్రాఫిక్ నిబంధనలపై కఠినంగా వ్యవహరిస్తామని, వాహనానికి సంబంధించిన అన్ని పేపర్స్ ఉండాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని, మైనర్లు వాహనం నడిపితే వారి తల్లితండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మద్యం సేవించి వాహనం నడిపితే మోటారు వాహన చట్టం కింద జైలు శిక్ష, జరిమానాలు తప్పవని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బాగ్ అంబర్ పేట్, మార్చి 4 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని తురాబ్ నగర్, మల్లికార్జున నగర్ లో 20 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పనులకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లికార్జున నగర్ లో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజీఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈలు మజీద్, సోమయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ ఛైర్మెన్ గా అపర్ణ



**సంగారెడ్డి, మార్చ్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాగానే రాష్ట్రంలో మున్సిపాలిటీ లల్లో ఆవిశ్వాసాల పక్రియ వేగవంతం చేసింది ప్రభుత్వం. రాష్ట్రంలో అధిక శాతం మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి జిల్లాల్లో నారాయణ ఖేడ్ సదాశివపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ ఖాతాలోకి చేర్చుకుంది. అధికారలో కాంగ్రెస్ ఉన్నా బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన పట్టు సాధించు కొన్నారు. సోమవారం పేట మున్సిపాలిటీలో నిర్వ హి %శీ% చిన భల ప్రదర్శన లొ 19 మంది కౌన్సిల్ సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపేరు. సరైన కొరం ఉండటంతో ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల అందరి సహాకారంతో పేట మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని ఛైర్మెన్ అపర్ణ తెలిపేరు. ఈ ఎన్నికకు సహకరించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింథా ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సువర్ణ అవకాశం

### టైడ్స్ ఆద్వర్యంలో తర్ఫీదు

**సిరిసిల్ల, మార్చి 4 (నిఘా న్యూస్):** తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్(టైడ్స్) ఆద్వర్యంలో లైట్ మోటార్ వెహికల్(ఎల్ఎంవీ), హెవీ మోటార్ వెహికల్ (హెచ్ఎంవీ)లో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టైడ్స్ ప్రిన్సిపల్ రాఘవన్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం తంగళ్లపల్లి మండలం మండేపల్లి టైడ్స్ లో ఉంటుందన్నారు. శిక్షణకు హాజరయ్యే యువతకు టైడ్స్ లోనే ఉచిత వసతి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణకు ఈ నెల 16 నుండి ప్రారంభం అవుతుందని, ఈ నెల 15 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 20 నుంచి 28 ఏండ్ల మధ్య ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెంది, 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినా పర్వాలేదని వివరించారు. అభ్యర్థి ఎత్తు 160 సెంటీమీటర్ల పైన ఉండి, దేశంలో ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మూడు నెలలపాటు అప్రెంటిస్ ఉంటుందని పేర్కొన్నారు. ఎల్ హెచ్ ఎం లైసెన్స్ ఏడాది పూర్తి అయిన వారికి హెచ్ ఎం వీ శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 10 వ తరగతి సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డ్, కులం, ఆదాయం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు, 6 ఫోటోలు తీసుకురావాలని సూచించారు. వివరాలకు 8985431720 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 4 (నిఘా న్యూస్):** మనస్తాపంతో ఫ్యాన్ కు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు అబ్దుల్లాపూర్ మెట్, బిసి కాలనీలో నివాసం ఉండే ఎస్ కే జిలానీ (50), ఇచ్చిన పిర్యాదు ప్రకారం అతని చిన్న కొడుకు ఎస్ కె ముక్రం (25), వృతి బైక్ మెకానిక్ 4వ తేదిన రెండు గంటలకు ఇంట్లో నిద్రపోకుండా అటూఇటూ తిరుగుతున్నాడు. అది గమనించిన తండ్రి జిలానీ కొడుకును ఇంకా పడుకోలేదా అని అడగగా ముక్రమ్ అతని బెడ్ రూంకు వెళ్లి పడుకున్నాడు. జిలానీ ఉదయం 5 గంటలకు లేచి చూడగా అతని కొడుకు ముక్రం బెడ్ రూంలో తాడుతో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించాడు. తన కొడుకు ముక్రం ఒక అమ్మాయిని ప్రేమించాడని ఆ అమ్మాయికి వేరే అతనితో పెళ్లి జరిగిందని జిలానీ తెలిపాడు. తరువాత ఆ అమ్మాయి విడాకులు తీసుకుందని తన కొడుకు ముక్రంతో ఫోన్ మాట్లాడడం మొదలు పెట్టిందని కొద్దిరోజులుగా ఆ అమ్మాయి తన కొడుకును పట్టించుకోవడం లేదని తన కొడుకు( ముక్రం) స్నేహితుడు ద్వారా తెలిసిందని దీంతో మనస్తాపానికి గురైన తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడాడని జిలానీ పిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగుదేశంలోకి చేరికలు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



**ఆత్మకూరు, మార్చ్ 4 (నిఘా న్యూస్):** జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం వాడపాలెం గ్రామ వైసీపీ మాజీ అధ్యక్షులు గనిశెట్టి శేఖర్ కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శేఖర్ కు కండువా కప్పి సత్యానందరావు సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి కరువయ్యిందని, ధరల, పన్నుల పెంపుతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదల కష్టాలు పోవాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి

### జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

**శ్రీకాకుళం, మార్చి 4 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేశామని,ఈ విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకు రావొచ్చని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ అన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలు-2024కి సంబంధించి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు,అసెంబ్లీ సిట్టింగ్ సభ్యులతో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహాయక పోలింగ్ స్టేషన్లు/స్థానాల మార్పు/ కొత్త పేర్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల్లో భాగంగానే జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు,పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2357 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పాతపట్నంలో అదనంగా ఒక సహాయ పోలింగ్ కేంద్రాన్ని అవసరం మేరకు ఏర్పాటు చేస్తామన్నారు. పాతపట్నం పోలింగ్ కేంద్రం



నం.291లో 1635 ఓట్లు ఉన్నాయని, 1,500 మంది కంటే అధికంగా ఓటర్లు ఉంటే మిగిలిన ఓటర్లకు మరో సహాయక పోలింగ్ కేంద్రం ప్రతిపాదించవచ్చన్నారు. అలాగే ఆమదాలవలస నియోజకవర్గంలో రెండు పాత కేంద్రాలను కొత్త చోటుకి మార్పు చేశామని ఇవి మినహా జిల్లాలో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. 115 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన పాఠశాలలు అప్ గ్రేడ్ కారణంగా జిల్లాలో 115 కేంద్రాల పేర్లు మాత్రమే మారాయని, కానీ అవి ఉండే స్థానాలను మార్చలేదని ఈ విషయాన్ని గమనించాలని కోరారు. జిల్లాలో అత్యధికంగా ఇచ్చాపురం నియోజకవర్గంలో 42 పోలింగ్ కేంద్రాల పేర్లు మారగా, శ్రీకాకుళం,పలాస నియోజకవర్గాల్లో ఎలాంటి మార్పులు లేవన్నారు. ఆ తర్వాత నరసన్నపేటలో 25, ఆమదాలవలసలో 22, పాతపట్నంలో 11, టెక్కలిలో 8, ఎచ్చెర్ల లో 7 పోలింగ్ కేంద్రాల పేర్లు మారినట్లు వివరించారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు లేక పోవడంతో జాబితాను ఆమోదించి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ పూర్తి చేశామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, శ్రీకాకుళం ఆర్డీవో సి.హెచ్.రంగయ్య, రౌతు శంకరరావు, మాధవరావు (వైయస్సార్సీపి), కింజరాపు ప్రసాద్, పి.ఎం.జే.బాబు (టిడిపి), దేసెళ్ళ మల్లిబాబు (కాంగ్రెస్), బిర్లంగి ఉమా మహేశ్వరరావు, సురేష్ బాబు సింగ్(బీజేపీ), డి.గోవింద రావు (సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐ వేధింపులు..

### వేధింపులు భరించలేక, సిక్ లో వెళ్తున్న సిబ్బంది

**హైదరాబాద్, మార్చి 4 (నిఘా న్యూస్):** హైదరాబాద్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని ఓ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి వేధింపులతో అక్కడ పని చేస్తున్న పోలీసు సిబ్బంది బెంబేలెత్తిపోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మల్టీ జోన్ నుంచి 8 నెలల క్రితం ఇక్కడికి బదిలీపై వచ్చిన సదరు అధికారి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తన వద్ద పని చేసే పోలీస్ సిబ్బందిపై వేధింపుల పర్వాన్ని కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు మొదలుకొని హోంగార్డు ల వరకు సదరు అధికారితో వేధింపులు తప్పడం లేదని తెలిసింది. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి టార్గెట్ చేసి మరి వారిని వేధిస్తూ అనరాని మాటలంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది వేధించడంతో పాటు సదరు అధికారి పై అవినీతి ఆరోపణలు సైతం గుప్పుమంటున్నాయి. తనకు అత్యంత ఆప్తులైన ఇద్దరు హోంగార్డులను ఆ అధికారి కలెక్టర్లుగా నియమించుకొని వారితో ఏరియాలోని హోటళ్లు, బార్లు, వైన్ షాపులు, టిఫిన్ సెంటర్ల యజమాన్యాల నుంచి ప్రతి నెల మామూళ్లు వసూలు చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారి వద్ద సదరు అధికారి పెద్ద మొత్తంలో వసూలు చేసి వాహనాలను వదిలి వేస్తున్నట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం డీజిల్ తీసుకెళ్తున్న ట్రక్కర్ డ్రైవర్ ఒకరూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా, సదరు ఎస్ హెచ్ఓ అతని వద్ద 10 వేల రూపాయలు తీసుకొని వెంటనే వాహనాన్ని వదిలేసినట్లు తెలిసింది. సదరు అధికారి వేధింపులు తట్టుకోలేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పని చేసిన ఓ ఎస్ఐ బదిలీ చేసుకుని వెళ్లినట్లు, మరో ఏఎస్ఐ సిక్ లీవ్ లో వెళ్లినట్లు తెలిసింది. పురుష సిబ్బందితోపాటు మహిళా సిబ్బంది కి సైతం సదరు అధికారి వేధింపులు తప్పడం లేదని తెలిసింది. మహిళలని కూడా చూడకుండా సదరు అధికారి సిబ్బందితో పరుష పదజాలంతో మాట్లాడుతూ, పని లేకున్నా రాత్రి వరకు స్టేషన్ లో ఉండాలంటూ హుకుం జారీ చేస్తూ వేధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే రూల్ కాల్ జరుగుతున్న సమయంలో పై జేబులో సెల్ ఫోన్ పెట్టుకున్న సిబ్బందిని నా ఫోటోలు తీస్తున్నారా అంటూ ఆ అధికారి నానా బూతులు తిట్టినట్లు తెలిసింది. సదరు అధికారి వేధింపులు భరించలేక సిబ్బంది ఇతనిపై ట్రాఫిక్ డిసిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలో మల్టీ జోన్ పని చేసిన సమయంలో సైతం ఈ అధికారి అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయినట్లు తెలిసింది. అదేవిధంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు అధికారికి ఇంక్రిమెంట్లు పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం.

# వ్యక్తి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లమ్

**విశాఖపట్నం, మార్చ్ 4 (నిఘా న్యూస్):** సమాజంలోని ప్రతీ వ్యక్తి అభివృద్ధితో రాష్ట్ర అభివృద్ధి ముడిపిడి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజయ్ కల్లమ్ అన్నారు. అవర్ స్టేట్-అవర్ లీడర్ ఇండియన్ ఇటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో టి.ఎల్.ఎన్ సభామంది రంలో నిర్వహించిన 'పాలనలో కొత్త పంథా-మనకోసం మన వద్దకు సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా అజయ్ కల్లమ్ మాట్లాడుతూ విధానపరమైన, మౌళిక మార్పులను ఈ ప్రభుత్వం చేసిందన్నారు. విద్య కమర్షియల్గా మారి పేదవారికి నాణ్యమైన విద్యగత మూడు దశాబ్దాలుగా దూరమయింద న్నారు. నేడు ఏపీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనుఅందించే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన వెనకడుకు వేయకుండా విద్యా రంగానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ వంటిసంక్షేమ పథకాలను వై.ఎస్ రాజశేఖర రెడ్డి ప్రారంభించారని, గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నేడు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా నూతనంగా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల




నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం, వైద్య రంగంలో 50 వేలకు పైగా సిబ్బంది నియామకం వంటివి జరిగాయన్నారు. రెండు లక్షలకు పైగా ప్రభుత్వ ఉ ద్యోగాలను ఈ ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల సంఖ్యకూడా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా ఆచార్య టి. షారోన్ రాజు వ్యవహరించగా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి. బాల మోహన్ దాస్, ఎమ్మెల్సీ పి.రవీంద్ర బాబు, ఆచార్య టి.తిమ్మారెడ్డి, జి.శాంత మూర్తి, సురేష్ బేత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్దురోతున్న మూడో కన్ను..

### కొన్ని నెలలుగా నిరుపయోగంగా సీసీ కెమెరాలు

### మండలంలో వరుస దొంగతనాలు

**దమ్మపేట, మార్చి 4 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో ఇటీవల కాలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. మొన్న మందలపల్లి, నిన్న ముష్టిబండ, నేడు దమ్మపేట ఇలా వరుస దొంగతనాలు మండలంలో జరుగుతున్నాయి, అయినప్పటికీ నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉండటంతో దొంగలు చిక్కకుండా జారుకుంటున్నారు. రెండున్నర ఏళ్ల క్రితం లక్షల రూపాయిలు పంచాయితీ సొమ్మును వెచ్చించి ఏర్పాటు చేయగా అవి కేవలం ప్రారంభోత్సవానికి పనికి వచ్చాయి. గ్రామంలో అనేకమార్లు సీసీ కెమెరాల అవసరం వచ్చినప్పటికీ ఉన్న కెమెరాలు పనిచేయకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన దాఖలాలు చాలానే ఉన్నాయి. దమ్మపేట మేజర్ పంచాయతీలో సుమారు 11సీసీ కెమెరాలు ఉండగా వాటిలో 3కెమెరాలు పనిచేస్తుండగా వాటిని మానిటరింగ్ చేసే ఎల్ఈడి పడకేసింది. దీనితో ప్రస్తుతానికి ఎన్ని కెమెరాలు పనిచేస్తున్నాయి అన్నది కూడా తెలుసుకోవటం కూడా కష్టంగా మారింది. ఇలా నిద్రావస్థలో సాగుతుంది ప్రస్తుత పంచాయితీ పాలన. అసలు విషయానికి వస్తే దమ్మపేట మండల కేంద్రంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోతూ చేతిలోని 40 వేల రూపాయిల నగదును కనురెప్పపాటు కాలంలో గ్రద్దలా



ఎగురేసుకు పోయారు.దమ్మపేట గ్రామానికి చెందిన యన్.అంజయ్య అనే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి సోమవారం బ్యాంక్ నుండి 40 వేల రూపాయలు విత్ డ్రా చేసుకొని ఇంటికి తిరిగి ఇంటి సమీపానికి రాగానే అంజయ్య పక్కకు వచ్చిన కేటుగాళ్లు తన కాలు విరిగింది బండి నుండి దిగేందుకు సహాయం చేయాలి అని కోరటంతో సాయం చేసేందుకు ముందుకు వచ్చిన అంజయ్యని ఏమార్చి సినీ పక్కిలో అంజయ్య చేతిలోని నగదు బ్యాగ్ ను లాక్కొని పరారయ్యారు. వయస్సు బారంతో పాటు బైక్ అతివేగంగా నడుపుతూ దుండగులు పారిపోవటంతో అంజయ్య వారిని వెంబడించలేక పోయారు. అయితే ఈ క్రమంలో కుటుంబ సభ్యులు దొంగలు ఎటునుండి వచ్చారు, ఎప్పటి నుండి తనను వెంభడిస్తున్నారు అనేది తెలుసుకునే ప్రయత్నం చేయగా గ్రామంలోని ఒక్క సీసీ కెమెరా పనిచేయటం లేదు అనే వాస్తవం తెలుసుకోనీ విస్తుపోవటం కుటుంబ సభ్యుల వంతు అయ్యింది. గ్రామ అభివృద్ధి,రక్షణ సౌకర్యం కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మండలంలో ఇన్ని దొంగతనాలు జరుగుతున్న సీసీ కెమెరాలపై కనీస పట్టింపు లేకపోవటం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయితి అధికారులు గ్రామ రక్షణ కోసం ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థను నిద్ర లేపకుంటే దొంగలు విచ్చలవిడిగా తిరిగే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# మత్స్యశాఖలో నిధుల దుర్వినియోగం

### విచారణ కోసం గోదావరి ఫిషర్ మెన్,బోట్ మెన్ మత్స్యకారుల సంఘం ప్రతినిధుల డిమాండ్

**పోలవరం, మార్చి 4 (నిఘా న్యూస్):** అర్హత లేని వ్యక్తికి మత్స్యశాఖ అధికారులు లక్షలాది రూపాయిల సబ్సిడీతో వాహనం మంజూరు చేశారని ఆరోపిస్తు స్థానిక వడ్డీల పేటకు చెందిన మత్స్యకారులు సోమవారం పోలవరం తాహసీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు.అనంతరం మండల రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసీల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో అర్హత లేని వ్యక్తికి నలభై శాతం సబ్సిడీపై ఇరవై మూడు లక్షల రూపాయల విలువచేసే వాహనాన్ని మత్స్యశాఖ అధికారులు మంజూరు చేశారని, దీనిపై విచారణ జరిపి అర్హులైన మత్స్యకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తాము ఎన్నోఏళ్లుగా చేపలు తరలించడానికి వాహనాల కోసం రుణాలకు దరఖాస్తు చేసున్నప్పటికి అధికారులు తిరస్కరిస్తున్నారని, మత్స్యశాఖ సంబంధం లేని వ్యక్తి, రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తికి ఆగ మేఘాలమీద సబ్సిడీపై ఇరవై మూడు లక్షల విలువ చేసే వాహనాన్ని మంజూరు చేశారని విమర్శించారు.తెల్లారితే చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్న తమకు



ప్రభుత్వ పథకాలు ఏమి అందడం లేదని, మత్స్యశాఖ అధికారులు తమకు అందుబాటులో ఉండరని, తమకు ఏ విషయాలు తెలియపర్చరని మత్స్య కార సొసైటీ సభ్యులు అన్నారు. ప్రాజెక్టు పై చేపలు వేటాడాలని వెళ్తుంటే పోలీసులు చేకపోస్ట్ లో నిలిపివేస్తున్నారని,గ్రామంలో చేపల చెరువులు లేవని, గోదావరిలో చేపలు తక్కువగా ఉన్నవని ప్రాజెక్టులో వేటడకుండా ఎక్కడ వేటాడాలని అన్నారు.ప్రభుత్వం తమ జీవనాదారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.మత్స్యశాఖ లో అనర్హులకు అక్రమంగా రుణాలను మంజూరు చేస్తున్న మత్స్యశాఖ అధికారుల తీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మత్స్య కార సంఘ ప్రతినిధులు కోరారు.



నల్లకుంట డివిజన్ లోని తిలక్ నగర్, సంజీవయ్య నగర్ బస్తీలకు చెందిన రెండు పొదుపు సంఘాలకు 11లక్షలు, మరో గ్రూపులకు 12 లక్షల చొప్పున మంజూరయ్యాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ అమృతలు గ్రూప్ సభ్యులకు చెక్కులను అందజేశారు.
*-నల్లకుంట, మార్చి 4 (నిఘా న్యూస్):*

## కేజీహెచ్ లో అభివృద్ధి పనుల పరిశీలన



**విశాఖపట్నం, మార్చి 4 (నిఘా న్యూస్):** విశాఖ కేజీహెచ్ లో అభివృద్ధి పనులను కలెక్టర్ మల్లికార్జున సోమవారం పరిశీలించారు. చిన్నపిల్లల అవసరాల నిమిత్తం ఆధునికరిస్తున్న ఐసీయూ వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన రెండు రోజుల్లో వార్డు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ కల్పిస్తున్న మౌలిక వసతులను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

## రాకేష్ ను అభినందించిన యూనివర్సల్ కరస్పాండెంట్



**తల్లాడ, మార్చి 4 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచిన తల్లాడ యూనివర్సల్ పూర్వ విద్యార్థి కె.రాకేష్ ను పాఠశాల యాజమాన్యం సోమవారం సన్మానించారు. కరాటే మాస్టర్ జి శ్రీకాంత్ శిక్షణలో కరాటే నేర్చుకొని సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానంలో నిలిచిన ఆయనను యూనివర్సల్ కరెస్పాండంట్ టీకే ప్రసన్నన్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చతువుతోపాటు మార్శ్యల్ ఆర్ట్సలో కూడా ముందుండాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో ఎల్.కె.జీ నుండి టెన్త్ వరకు చదివిన రాకేష్ ప్రస్తుతం ఏం బి బి ఎస్ ద్వితీయ సంవత్సరం చతువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఛాంపియన్షిప్ షిప్ తీసుకొచ్చిన రాకేష్ ను డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, ఉపాధ్యాయులు అభినందిచారు.

## పల్స్ పోలియో విజయవంతం

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్



**తాండూరు, మార్చి 4 (నిఘా న్యూస్):** తాండూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో 99 శాతం జాతీయ పల్స్ పోలియో నివారణ చుక్కలను అర్హులైన చిన్నారులకు వైద్య సిబ్బంది వేసినట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నుండి సోమవారం చిన్నారులకు జాతీయ పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనివార్య కారణాల వలన ఆదివారం, సోమవారం చుక్కల మందు వేయించుకొని చిన్నారులకు మంగళవారం సైతం వైద్య సిబ్బంది చిన్నారుల ఇంటింటికి సందర్శించి జాతీయ పల్స్ పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రుల వైద్య సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

# విజన్ విశాఖను వివరించనున్న సిఎం: గుడివాడ

విశాఖపట్నం, మార్చి 4 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు విశాఖ మహా నగరం అని, ఈ నగరం ఏపీకి గ్రోత్ ఇంజన్ అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక రాడిసన్ బ్లూ హోటల్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో రాష్ట్ర అభివృద్ధి, మరీ ముఖ్యంగా విశాఖ నగర ప్రాముఖ్యత, ఈ నగరానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తు గురించి చర్చించటమే కాకుండా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల సర్వతో ముఖాభివృద్ధికి తీసుకున్న చర్యల గురించి కూడా తెలియజేయనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. మంగళవారం రాడిసన్ బ్లూ హోటల్ లో జరగనున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమలు, పర్యాటకం, హాస్పిటల్స్, హోటల్స్, మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు చెందిన సుమారు 2000 మంది ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలియజేశారు. విశాఖపట్నం విజన్ డాక్యుమెంటును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీరికి తెలియజేయునన్నారని అమర్నాథ్ వివరించారు. విశాఖ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు దీటుగా, ఈస్ట్ కోస్ట్ కు గేట్ వే గా విశాఖను తీర్చిదిద్దాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్టు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.



1500 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సుమారు 100 కోట్ల రూపాయలు ముడసర్లోవ లో నిర్మించనున్న జీవీఎంసీ నూతన భవనానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అలాగే సుమారు 9 నుంచి 10 కోట్ల రూపాయలు వేయడంతో టెర్టెల్ బీచ్ ను ఏర్పాటు చేయనున్నారని దీనికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని అమర్నాథ్ తెలియజేశారు. వెంకోజీ పాలెం నుంచి మారియట్ హోటల్ వరకు నిర్మించనున్న ఆల్టర్నేటివ్ డబల్ రోడ్డుకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా తెలియజేశారు. మధురవాడకు కనితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఏర్పాటు చేయనున్న వాటర్ సప్లై ప్రాజెక్టుకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఐటిఐ, పాలిటెక్నికల్ కళాశాలల అభివృద్ధికి సంబంధించి భవిత పేరుతో చేపట్టనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తెలియజేస్తారని అలాగే 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఐ.టి.ఐ లు, పాలిటెక్నిక్ కళాశాలల ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్గా ప్రారంభిస్తారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. సచివాలయంపై రాసిన రాతలు పచ్చి అబద్ధాలు అమరావతిలోని సచివాలయ భవనాన్ని తాకట్టు పెట్టారంటూ వస్తున్న వార్తలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ, కొన్ని పత్రికలు కావాలని అటువంటి వార్తలు రాస్తున్నాయని, ఆ రాతలు అన్ని పచ్చి అబద్ధాలను మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ తప్పుడు వార్తలపై ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ కి ఫిర్యాదు చేయబోతుందని అమర్నాథ్ తెలియజేశారు. 2016-17 సంవత్సరాల మధ్య సి.ఆర్.డి.ఏ తీసుకున్న 1900 కోట్ల రూపాయలు అప్పు తప్ప తామేమి, కొత్తగా అప్పు తీసుకురాలేదని అమర్నాథ్ వివరించారు. విశాఖ నగరం అభివృద్ధి చెందకూడదు అన్న దురుద్దేశంతో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై 600 తప్పుడు కేసులు పెట్టాయని, అయినప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి లక్ష్యాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు.



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం బోట్య తండా కు చెందిన నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటి ప్రభుత్వ ఉద్యోగాలలో విజయకేతనం ఎగురవేశారు. బోట్య తండాకు చెందిన భూక్య నవ్య ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా, భూక్య కవిత ఫిజికల్ సైన్స్ టీచర్ గా, భూక్య కావేరి సివిల్ కానిస్టేబుల్ గా, నవీన్ నాయక్ టిఎస్ఎస్ పి.కానిస్టేబుల్ గా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. ఈ గ్రామానికి చెందిన నలుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో గ్రామ పెద్దలు ప్రజలు వారిని అభినందించారు.

*-నల్గొండ, మార్చి 4(నిఘా న్యూస్):*

## ఇంటింటికి పోలియో నివారణ చుక్కలు

### జిల్లా కుటుంబ నియంత్రణ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ వై. పవిత్ర



**తాండూరు, మార్చి 4 (నిఘా న్యూస్):** జాతీయ పల్స్ పోలియో చుక్కలు వేయించడంతో చిన్నారుల ఆరోగ్యం పదిలం. అని జిల్లా కుటుంబ నియంత్రణ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ వై. పవిత్ర వెల్లడించారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులకు సోమవారం యాలాల మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అనుష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో నివారణ చుక్కలు వేయడం జరిగిందని జిల్లా కుటుంబ నియంత్రణ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా కుటుంబ నియంత్రణ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ వై. పవిత్ర యాలాల మండల పరిధిలోని అగ్గనూరు గ్రామాన్ని పర్యటించి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా పల్స్ పోలియో చుక్కలు వేసుకొని చిన్నారులకు సైతం మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి చుక్కల మందు వేస్తారని తెలిపారు.

## విశాఖ దక్షిణ టీడీపీ టికెట్ కంచర్లకే..!



**విశాఖపట్నం, మార్చి 4 (నిఘా న్యూస్):** టీడీపీవిశాఖ దక్షిణనియోజక వర్గ టికెట్ కోసం బలమైన పోటీ నెలకొంది. నియోజక వర్గం ఇంచార్జి గండి బాబ్జీ కొంత కాలంగా టీడీపీ దక్షిణ టికెట్ రేసులో వున్నారు. సినిమా నిర్మాత, ప్రముఖ సంఘ సేవకుడు, ఉపకార చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కంచర్ల అచ్యుత రావు పోటా పోటీ గా టీడీపీ టికెట్ కోసం ప్రయత్నిస్తూ అంతే పోటాపోటీగా పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ దక్షిణ ఎమ్మెల్యే టికెట్ నిర్మాత, సంఘ సేవకుడు కంచర్ల అచ్యుత రావుకి ఖరారు అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఐతే టీడీపీ జనసేనల తొలిజాబితా టికెట్స్ ప్రకటించడంతో రెండో జాబితా పై చర్చల్లో భాగంగా విశాఖ దక్షిణ టీడీపీ కి కంచుకోటగా వుంది, కనుక ఇక్కడ టీడీపీ అభ్యర్థికి టికెట్ ఇవ్వడం ఖాయం అని అదిష్టానము నిర్ణయించడం తో పాటు లోకల్ సర్వే ఆధారముగా నిర్మాత కంచర్లకి టీడీపీ టికెట్ కేటాయించినట్లు వార్తలు వస్తున్నాయి. కంచర్ల ప్రజలకీ సేవ చేయాలనే సంకల్పం తో వున్నట్లు డబ్బు సంపా దించుకునే అవకాశం బిల్డర్ గా వుండి కూడా అవన్నీ వదిలేసి పార్టీ కోసం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కొంత కాలంగా టీడీపీ అధినేత చంద్రబాబు లోకేష్ తో టచ్ లో ఉండటంతో పాటు నియోజక వర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

# ప్రజా పాలనలో కొలువుల జాతర

### 5,192 మందికి నియామక పత్రాలు అందించిన సీఎం

### జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన సత్యవేణి




**కరీంనగర్, మార్చి 4 (నిఘా న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 90 రోజుల్లోనే ప్రజలు మెచ్చే విధంగా తన పరిపాలన కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన విషయంలో ఒక అడుగు ముందుకు వేసి 5192 మంది కి జూనియర్ లెక్చరర్, గురుకుల టీచర్లు గా ఉద్యోగ నియామక పత్రాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఇదే కాకుండా ఎన్నోరోజులుగాఎదురుచూస్తున్న నిరుద్యోగులకు మెగా డీఎస్సీని ప్రకటించి త్వరలోనే వారికి కూడా ఉద్యోగాలు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉండడం నిరుద్యోగుల్లో ఆనందం వెల్లులిస్తుంది. ఈ నేపథ్యంలో తాను వైశ్య కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకున్నానని రేవంత్ రెడ్డి సర్కార్లో నాకు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని సత్యవేణి తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నో రోజుల నుండి ఎదురు చూసిన ఉద్యోగ నియామకాలు లేక నిరుత్సాహంగా ఉన్న మాకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రం అందించడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

# పేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుమార్



సంగారెడ్డి, మార్చ్ 4 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి పార్టీ నాయకులను కార్యకర్తలను తప్పక తగిన గుర్తింపు లభిస్తు%శీ% దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. 136 ఏండ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందనీ అన్నారు. ప్రతి కార్యకర్త సేవకుడిగా పని చేయాలని సూచించారు. బి అర్ ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ ఏర్పాటు కావాలంటే 14 నెలల సమయం పట్టేదనీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో జగ్గారెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట రెండు నెలల్లోనే మార్కెట్ కమిటి నియమించారని తెలిపారు. మార్కెట్ కమిటీ ఓసి జెనరల్ కేటగిరిలో ఉన్న ఓ దళిత బిడ్డకు చైర్మెన్ పదవి కట్ట బెట్టి తమ ఉందా తనం చాటు కొన్నారని అన్నారు. ప్రజలకు మాట ఇస్తే తప్పని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటి నూతన చేర్మెన్ సాదకుల కుమార్ మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వం ఆ పార్టీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంట తిరిగి తిరిగి చైర్మెన్ పదవి కోసం అలసి పోయానని బి అర్ ఎస్ పార్టీ నీ వదిలి కాంగ్రెస్ పార్టీ లో చేరిన తరువాత రాష్ట పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట ఇచ్చారని ఓ దళిత బిడ్డకు చైర్మెన్ పదవి కట్ట బెట్టరని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఈ ప్రమాణ స్వీకారం సభలో లేక పోవడం బాధాకరమని అన్నారు. నూతన మార్కెట్ కమిటీ అందరు డైరెక్టర్ల సహకారం తో అన్ని విధాల అభివృద్ధి చేపడతామని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతమని తెలిపారు. నూతన మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మ్యాడం రాధ కృష్ణ, కమిటీ మెంబెర్స్ బెగారి చిరంజీవి విశ్వంనాథ్ కళావతి నరేందర్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ చౌహాన్ సొమ్లు శివకుమార్ మహమ్మద్ యూసుఫ్ మధుకర్ శైలెందేర్ రెడ్డి కిందొడ్ల శేకర్ కొత్త లక్ష్మన్ కుమార్ కొమ్మ రమేష్ కమిటీ సభ్యులు గా నియమించటం జరిగిందని పేర్కొన్నారు. కమిటీ నియామక పత్రాలు సభ్యులకు అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాపము తప్పక పట్టించును

**పెద్దపల్లి, మార్చ్ 4 (నిఘా న్యూస్):** ఉత్తర ప్రదేశ్ లో జరిగిన అవాంఛనీయ సంఘటనపై పెద్దపెల్లి జిల్లాలోని క్రైస్తవ సంఘాలన్నీ సార్వత్రిక సంఘంగా ఏకమై ఈ దుర్మార్గపు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రభువైన ఏసుక్రీస్తును తల పైన ముళ్ళ కిరీటం పెట్టి కొరడాలతో కొడుతూ సిలువ వేయడానికి తీసుకొని వెళ్ళు చుండగా లూకా23:34 రాయబడిన మాట, ఆయన వారి పక్షాన తండ్రి మీరేమ్ను చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని కోరెను. ఆయన వదకు తేబడిన గొర్రె పిల్లగా వచ్చి సర్వ మానవాళి కోసం మరణించి సర్వ లోకానికి తన ప్రేమను పంచాడు ఈ రోజుల్లో క్రైస్తవులు ఏసుక్రీస్తును పోలి ప్రవర్తనలో క్రియలలో ప్రార్థనలో కనపరుస్తున్నారు. మార్కు16:15, ప్రకారం సర్వ లోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి.అని బైబల్ విధానాన్ని ప్రకటిస్తున్నారు. దేవుడు ఆయన బిడ్డల్ని ముట్టిన వారిని నిర్దోషిగా ఎంచడు. వారిని ముట్టిన వారిని ఆయన తన గ్రుడ్డును ముట్టిన వానిగా ఎంచుతాడు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపైకి ఆయన ఉగ్రత తప్పక వస్తుంది. సొదమో గ్రోమోరో పట్టణం ను దేవుడు అగ్ని, గంధకం, చేత ఆహుతి చేశాడు, ఇప్పటికీ ఆ గాలిలో ఏ పక్షి ఎగరదు, ఆ నీటిలో ఏ జీవి నివసించదు, ఇప్పటికీ ఆ పట్టణంలో పొగలు లేస్తూనే ఉన్నాయి, ఇది దేవుని ఉగ్రతకు రుజువు. అయినా ఆర్టికల్ 25,26, ప్రకారం ఎవరైనా ఏ మతాన్ని అయినా స్వేచ్ఛగా ప్రకటించు కోవచ్చు అని రాజ్యాంగంలో స్పష్టంగా లికించబడినది గదా ఆర్ఎస్ఎస్ వాళ్లకి ఏంటి నొప్పి అని క్రైస్తవ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

## 175 స్థానాలకు బీఎస్పీ పోటీ



**విశాఖపట్నం, మార్చ్ 4 (నిఘా న్యూస్):** బహుజనుల చైతన్యం కోసమే కాన్షిరాం బహుజన సమాజ పార్టీ స్థాపించారని మాజీ డిజీపి జె.పూర్ణ చంద్రరావు పౌర గ్రంథాలయంలో జరిగిన బిసి ఆత్మీయ సభలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 175 సీట్లకు అభ్యర్థులను ప్రకటిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బి ఎస్ పి రాష్ట్ర సమన్వయ కర్తగా తనను నియ మించినందుకు మాయావతికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీల, రెండు కులాల మధ్య రాజకీయ సంఘర్షణ జరుగుతుందన్నారు కోట్లు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసే ధన వంతులు మాత్రమే ప్రధాన రాజకీయ పార్టీల్లో ఉంటూ ప్రజలను శాసి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి కాంగ్రెస్ వైసీపీ టీడీపీలకు ఎలెక్టోరల్ బాండ్లు వున్నా యన్నారు అన్ని రంగాలను ప్రైవేటు పరం చేస్తున్నారని ప్రభుత్వ స్కాలర్షిప్ లను కూడా ప్రైవేట్ కళాశాల యాజమాన్య జేబుల్లోకి వెళ్తున్నాయని ఇంజనీరింగ్ మెడిసిన్ చేసే పిల్లలకు ప్రైవేట్ కళాశాలలో సరైన విద్యను అందించడం లేదని చెప్పారు. రాజకీయ వ్యాపారంలో రూ.20,30 కోట్లు పోటీ చేస్తున్న వారు ఖర్చు చేసి ఏ ఆశిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే,బి.ఎస్.పి ఏపీ రాష్ట్ర అధ్యక్షులు లకే రాజారావు,రాష్ట్ర కార్యదర్శి రాంబాబు,నగర అధ్యక్షులు ప్రశాంత్, డీఎస్పీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి కదిరి రాము తది తరులు ప్రసంగించారు.

## దివ్యాంగులకు ఉపకరణాలను అందించిన మంత్రి



**కూసుమంచి, మార్చి 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం దివ్యాంగులకు ఉపకరణాల అందజేతలో భాగంగా 12 మందికి వాహనాలు అందజేశారు. ఒక్కో వాహనం రూ. 1,17,500 ల చొప్పున రూ. 14,10,000 విలువచేసే 12 వాహనాలు దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగులను పేరు పేరునా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. మిగిలిన వారందరికి ఉపకరణాలు అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె.శ్రీరామ్, ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు పోలియోటీకాలు

### తల్లాడ ఆరోగ్య సిబ్బంది



**ఖమ్మం/తల్లాడ, మార్చి 4 (నిఘా న్యూస్):** మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి మిరప కోతల నిమిత్తం తల్లాడ మండలానికి వచ్చిన వలస కూలీలకు తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం పోలియో చుక్కలు వేశారు. తల్లాడ మండలంలోని వలస కూలీలు ఇటుక బట్టీలు, తదితర ప్రాంతాల్లో ఉన్నా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఇంటింటికి తిరిగి ఇంకా ఎవరైనా ఇంటి లోపల పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి వారికి ఇంటి వద్దనే పోలియో చుక్కలు వేశారు. సుమారు 1063 గృహాలను సందర్శించి 173 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ చుక్కలు వేయించుకొని అంగవైకల్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**కోనసీమ, మార్చి 4 (నిఘా న్యూస్):** గత నెల 26న విశాఖ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కిడ్నాప్ కేసులో యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీను నాయక్ కథనం ప్రకారం విశాఖపట్నం మధురవాడ బక్కన్నపాలెంకి చెందిన ఫోటో గ్రాఫర్ పోతిన సాయి విజయ్ పవన్ కళ్యాణ్ కుమార్ (23) అనే యువకుడు ఆన్లైన్ ఈవెంట్స్ చేస్తూ ఉండేవాడని,తండ్రి పోతిన శ్రీను ఆటో డ్రైవర్ , తల్లి పోతిన రమణమ్మ కార్ షెడ్ జంక్షన్ లో ఫాన్సీ వ్యాపారం చేస్తుంటారు. గత పదిరోజులుగా ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన పోతుల తేజ ఫోటో గ్రాఫర్ అనే 19 ఏళ్ళ యువకుడు, ఆన్లైన్‌బుకింగ్‌పేరుతో పోతిన సాయితో పరిచయమయ్యాడని, షణ్ముఖ తేజ అనే యువకుడు సాయి వద్ద ఉన్న హై టెక్నాలజీ కెమెరాలపై మోజు పడినట్లు ఆ కెమెరాలు సుమారు 15 లక్షలు విలువ ఉంటుందని అంచనా వేశారు. అయితే ఆ కెమెరాలను ఎలా అయినా దక్కించుకోవాలని పన్నాగంతో పోతిన సాయి కి పెద్ద ఈవెంట్ ఉందని రావులపాలెంలో ఆ ఈవెంట్ కి నీ దగ్గర ఉన్న కెమెరాలతో ఇద్దరం కలిసి ఈవెంట్ చేద్దామని ఆ ఈవెంట్ చేస్తే సినిమాలలో అవకాశం వస్తుందని ఆశ చూపి ప్రతీ రోజు సోషల్ మీడియాలో చాట్ చేస్తూ మాట్లాడేవారు.అయితే సోమవారం ఫిబ్రవరి 26వ తేదీ పోతిన సాయి రావులపాలెం వచ్చేందుకు తన కెమెరాలతో కార్ షెడ్ వద్ద బస్ ఎక్కి రైల్వేస్టేషన్లో ట్రైన్లో రాజమండ్రి దిగాడు. షణ్ముఖ తేజ రాజమండ్రిలో ఏపీ 39 ఎండి 4568 నెంబర్ గల కారు అద్దెకు తీసుకుని రాజమండ్రిలో సాయిని కారు ఎక్కించుకుని ఆలుమూరు రావులపాలెం పరిసర ప్రాంతంలోకి తీసుకు వెళ్లాడు. పోతిన సాయికి అనుమానంతో తప్పించుకునే అవకాశం లేక కారు వెనుక భాగంలో ఉన్న నెంబర్ ప్లేటు ఫోటో తన తల్లికి వాట్సాప్ ద్వారా పంపిచి షణ్ముఖ తేజ ఫోన్ నెంబర్ ఇచ్చి తెలియని వారితో ఈవెంట్ కి వచ్చానని,నా ఫోన్ పనిచేయకపోతే ఇచ్చిన నెంబర్ కి ఫోన్ చెయ్యండి అని చెప్పి ఆఖరి సారి మాట్లాడినట్లు సమాచారం. తల్లి కుమారుడు సాయి ప్రమాదంలో ఉన్నట్టు గమనించలేక సరే అన్నది.ఎప్పుడూ ఈవెంట్ కి వెళ్లినా ప్రతీరోజు మాట్లాడే కొడుకు ఫోన్ స్విచ్ అఫ్ రావటంతో కొడుకు ఇచ్చిన నెంబర్ కి ఫోన్ చేయగా స్విచ్ అఫ్ రావటంతో ఆందోళన చెందుతూ ఫిబ్రవరి 29న పీఎంపాలెం పోలీసులకు పిర్యాదు చేసారు. పీఎంపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా పలు కీలక ఆధారాలను సేకరించి మూలస్థానం అగ్రహారం గ్రామానికి చెందిన పోతుల తేజగా గుర్తించారు. శుక్రవారం మార్చ్1వ తేదీన పోతిన సాయి కుటుంబ సభ్యులతో పీఎంపాలెం సీఐ రామకృష్ణ ఆదేశాలతో మూలస్థాన అగ్రహారం వెళ్లగా పోతుల తేజ అప్పటికే పరారీలో ఉన్నాడు. తల్లి తండ్రులను విచారించగా పోతిన సాయిని హత్య చేసి ఆ కెమెరాలను పైన గదిలో పెట్టి తాళం వేసాడని, సీఐ ఆదేశాలతో గది తాళలను పగలగొట్టగా గదిలో కెమెరాలు లభ్యమయ్యాయి.కెమెరాలను పోతుల తేజ తండ్రిని



విశాఖపట్నం పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కి తరలించారు. హత్య చేసిన పోతుల తేజ తన వద్ద ఉన్న వేరొక నెంబర్ ని సేకరించిన పోలీసులు ట్రేస్ చెయ్యగా అన్నవరంలో లోకేషన్ ట్రేస్ అవ్వగా పోలీసులు లోకేషన్ ని రీచ్ అయ్యేసరికి ఫోన్ అఫ్ రావటంతో తప్పించుకున్నట్లు సమాచారం. శనివారం మరో కీలక ఆధారం సేకరించిన పోలీసులు పోతుల తేజకి ఫేస్ బుక్ ద్వారా విశాఖపట్నం కంచరపాలెం అమ్మాయితో పరిచయం ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు ఆ అమ్మాయిని, ఆమె తల్లిని పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కి తీసుకు వచ్చి విచారించి ఆమెతో షణ్ముఖ తేజతో చాటింగ్ చేయించారు. ఆమె మెసేజ్ కి స్పందించటంతో పోలీసులు సకాలంలో పోతుల తేజని వలపన్ని పట్టుకున్నారు.అనంతరం విచారించగా పోతిన సాయిని నక్కా వినోద్ కుమార్ అనే యువకుడి సహకారంతో హత్య చేసినట్లు నిర్ధారించి తేజ ఇచ్చిన సమాచారంతో మృతదేహన్ని మూలస్థాన అగ్రహారం గ్రామంలో గల లంక పరిసర ప్రాంతాల్లో గుర్తించి మృతుని కుటుంభ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు బక్కన్నపాలెం సిఐ, ఎస్ఐలు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# రామ భక్తులందరూ...
# బిజెపి కార్యకర్తలు కారు

- మోడీకి హ్యాట్రిక్ అవకాశం లేదు
- కమ్యూనిజమే నిజమైన ప్రత్యామ్నాం
- ఖమ్మం సహా ఐదింటిలో ఒకస్థానం నుంచి పోటీ
- సిపిఐ పార్లమెంటరీ సదస్సులో కూనంనేని




**ఖమ్మం, మార్చి 4(నిఘా న్యూస్):** దేశంను అన్ని రంగాలలో వెనుకబాటు తనానికి గురిచేసిన మోడీ మూడోసారి ప్రధాని అయ్యే అవకాశం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాముడు, మతం వేరని పాలన పై ప్రజల అభిప్రాయం వేరని ఆయన స్పష్టం చేశారు. రామ భక్తులందరూ బీజేపీ కార్యకర్తలు కాదన్న విషయాన్ని బీజేపీ బిఆర్ఎస్. ఎస్లు తెలుసుకోవాలన్నారు. ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సిపిఐ సదస్సు సోమవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు మరింత పేదలవుతున్నారని పాలకులు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితిపై అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మారిన జీవన పరిస్థితులలో నెలకు రూ.20వేలు ఖర్చు చేయగలిగేవారు కూడా పేదలేనని ఆయన తెలిపారు. ప్రజల మధ్య అగాధాలు సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదని హిందూ మతం బీజేపీతో రాలేదని బీజేపీ ఓటమి తర్వాత పోదని బీజేపీ అనుబంధ మతసంస్థలు ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. ఉత్తర భారత దేశంలో మోడీ ప్రభ మసక బారుతుందని అనేక రాష్ట్రాలలో ఇండియా కూటమి పక్షాల మధ్య అవగాహ కుదరడంతో బీజేపీ బెదరింపులకు పాల్పడుతుందని సాంబశివరావు తెలిపారు. రామాలయం నిర్మించినా ఏటా రెండు కోట్ల ఉద్యోగాలివ్వ లేదని, రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని, కార్మికులకు హక్కులు దక్కలేదని దీనితో మోడీ ఏమిచేశారని ప్రశ్న ఉద్భవిస్తుందని అదే మోడీని ఓడిస్తుందన్నారు. నితీష్ కుమార్ తిరిగి ఏన్డీఏలో చేరిన తరువాత బీహార్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మిగిలిన ఉత్తరాధి రాష్ట్రాలలో గత ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మళ్ళీ బీజేపీకి రాబోవన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఓటమి తర్వాత మరింత బలహీనపడింది. సెంట్ మెంట్ పునాదులపై గెలిచిన బిఆర్ఎస్. సెంటిమెంట్‌తో పాటు క్యాడర్ కూడా పోయిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం, నల్లగొండ, భవనగిరి, వరంగల్, పెద్దపల్లి స్థానాలలో ఏదొక స్థానాన్ని కేటాయంచాలని కాంగ్రెస్ కు ప్రతిపాదించామని ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కమ్యూనిస్టులు బలంగా వుండి బిఆర్ఎస్.పై పోరాడిన చోట దక్కిందని, ఇప్పటికీ కమ్యూనిస్టులు బలంగా ఉన్నారన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గెలుపు ఓటములను బేరేజ్ వేసే క్రమంలో కొన్ని సందర్భాలలో ఓట్లు తగ్గి ఉండవచ్చు కాని కమ్యూనిస్టుల పునాదులు బలంగానే ఉన్నాయని సాంబశివరావు తెలిపారు. బిఆర్ఎస్ బీజేపీలను మరోసారి ఓడించాలంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేయక తప్పదన్నారు. సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని బలమైన శాఖల నిర్మాణం జరగాలన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఓడించాలని సాంబశివరావు పిలుపు నిచ్చారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా ఈ సదస్సులో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ఛైర్మన్ మహ్మద్ మౌలానా, కార్యవర్గసభ్యులు బి. అయోధ్య, సి.పి.ఐ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు మిర్యాల రంగయ్య, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జాని మియా, ఏపూరి లతాదేవి, మున్నాలక్ష్మికుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కె.సారయ్య, కల్లూరి వెంకటేశ్వర రావు, కొండపర్తిగోవిందరావు పాల్గొన్నారు.





## వైశ్యులను విస్మరిస్తే గుణపాఠం తప్పదు

### రెండు దశాబ్దాలుగా పార్లమెంట్ లో ప్రాధాన్యత కరువు
### వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం

**బాలాపూర్, మార్చ్ 4 (నిఘా న్యూస్):** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు కనీసం రెండు టికెట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో చంపాపేట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో పార్లమెంట్ ఎన్నికలు వైశ్యుల పాత్ర పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి పార్లమెంటులో వైశ్యులకు ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయపరంగా వైశ్యుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఉద్యమకారునికి మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే వైశ్యులందరూ తప్పకుండా బీఅర్ఎస్ పార్టీ వెంట నడిచి అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తామనీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. 2014 ,18, 23లలో కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కేటాయించలేదని, ఈ పార్లమెంట్ ఎన్నికలోనైన కనీసం ఒక్క సీటైన కేటాయించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి పార్టీ కూడా ఎన్నికల్లో కనీసం రెండు సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేష్, రామ్ నరేష్ కాచం సాయి కాచం సుష్మ , కోడుమూరి దయాకర్ బల్దే శ్రీధర్, బచ్చు శ్రీనివాస్, గార్లపాటి జితేందర్, శేఖర్, ప్రభు గుప్త, ఉప్పల శ్రవణ్, కూర రమేష్, పూరి నరేందర్, రావికంటి శ్రీనివాస్, అంజయ్య, వివిధ పార్టీల చెందిన నాయకులు పాల్గొన్నారు.

### రాత్రింబవళ్లు బెల్టు షాపుల సర్వీస్
## గల్లిగల్లి కో బెల్ట్ షాపు

- వైన్ షాపులను మించిపోతున్న బెల్ట్
- లెక్కకు మించి నాటుసారా దుకాణాలు
- యదేచ్ఛుగా సిట్టింగ్ లు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**ఎటపాక, మార్చి 4 (నిఘా న్యూస్):** బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన అధికారులు షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారనే విమర్శలు ప్రజల్లో బహిరంగంగా వినపడుతున్నాయి. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు నాటు సారా దుకాణాల వ్యవహారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. అలాగే బెల్ట్ షాపులు నాటుసారా దుకాణాలు ఇళ్ల మధ్యలో విక్రయిస్తుండడంతో మద్యం సేవించినవారు దారిలో వస్తున్న ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు రాత్రి అని తేడా లేకుండా మద్యాన్ని విక్రయిస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకుల వల్ల మద్యానికి అలవాటు పడినవారు కుటుంబ కలహాల్లో విచక్షణ కోల్పోయి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని మండల ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులపై మండిపడుతున్నారు. అధికారులు బెల్టు షాపులపై నిఘా పెట్టకుండా అడపా దడపా దాడులు చేస్తూ చేతులు దులుపు కుంటున్నారే తప్ప బెల్టు నాటుసారా దుకాణాలకు అడ్డుకట్ట వెయ్యలేక పోతున్నారని విమర్శలు వినపడుతున్నాయి.త్వరలో ఎన్నికల జరిగే సమయం కావడంతో బెల్ట్ షాపులను కట్టడి చేయకపోతే ఇంకా ఎన్నో గొడవలు జరిగే ఆస్కారం ఉంటుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## ఘనంగా రెడ్‌బుల్ సోప్‌బాక్స్ రేస్




**హైదరాబాద్, మార్చి 4 (నిఘా న్యూస్):** రెడ్ బుల్ సోప్ బాక్స్ రేస్ ఫిల్మ్ నగర్ లోని రా వ నా నా య ం ం డ ం స్టూడియోలో ఘనంగా నిర్వహించినట్లు రేస్ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోప్ బాక్స్ రేస్, రెడ్ బుల్ దీర్ఘకాలిక ఐపి స్పెయిన్, ఇటలీ, యుకె, యుఎస్ఎ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. గురుత్వాకర్షణ శక్తితో నడిచే సోప్ బాక్స్ వాహనాలను రూపొందించడంలో ఈ ప్రాంతం నలు మూలల నుంచి వచ్చిన బృందాలు తమ చాతుర్యాన్ని, అభిరుచిని ప్రదర్శించడంతో ఈవెంట్ అద్భుతంగా జరిగిందన్నారు. భారతదేశం అంతటా 23 వివిధ రాష్ట్రాల నుంచి 3300 రిజిస్ట్రేషన్లు జరగ్గా, 28 వాహనాలు హైదరాబాద్ మీదుగా ప్రయాణించాయని అన్నారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ చెస్ క్రీడాకారిణి తానియా సచ్ దేవ్, భారత హాకీ క్రీడాకారుడు మన్ ప్రీత్ సింగ్, హాకీ దిగ్గజం లాల్ రెమ్ సియామి, డాకర్ ర్యాలీ 2 ఛాంపియన్ హరిత్ నోవా, వాల్ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్ టీం గుర్ ప్రీత్ సింగ్ సంధు తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు.

## భూ కబ్జాదారులపై ఉక్కు పాదం




**విశాఖపట్నం రూరల్, మార్చి 4 (నిఘా న్యూస్):** విశాఖలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో భూ కబ్జాలకు పాల్పడే కబ్జాదారులపై ఉక్కు పాదం మోపనున్నట్లు సిపి రవిశంకర్ హెచ్చరించారు. పోలీస్ కమిషనరేట్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాట వినని వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం అవసరం బట్టి నగర బహిష్కరణకు సిఫార్సు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.

## కొడుకును కత్తితో పొడిచిన తండ్రి


### మద్యానికి బానిసైనాడని అసహనానికి గురైన తండ్రి



**తూప్రాన్, మార్చి 4 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తాగుడికి బానిసై కుటుంబ సభ్యులను వేధిస్తున్న గొల్ల వంశీ(25)పై తండ్రి గొల్ల కిష్టయ్యతో పాటు మరో వ్యక్తి అయిన ట్రాక్టర్ డ్రైవర్ లక్ష్మయ్యతో కలిసి వంశీపై కత్తులతో తీవ్రంగా గాయపరిచారు. అనంతరం తీవ్ర గాయాలైన వంశీని గ్రామస్తులు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మూడు నెలల క్రితం కిష్టయ్య భార్య ఆత్మహత్యా చేసుకోగా కొడుకు వంశీ తాగుడుకి బానిసయ్యాడని, భార్య సైతం పుట్టింటికి వెళ్లి పోయిందని అసహనానికి గురైన తండ్రి దీంతో విసుగిచెంది కిష్టయ్య మరో వ్యక్తితో కలిసి కొడుకుపై కత్తులతో దాడికి పాల్పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడయింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ శివానందం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రామోజి ఫిల్మ్ సిటీలో ఘోరం

### పని ఒత్తిడితో ఓ మహిళా ఉద్యోగి బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 4(నిఘా న్యూస్):** రామోజీ ఫిలిం సిటీలో ఘోరం జరిగింది. పని ఒత్తిడితో ఓ మహిళ ఈనాడు బిల్డింగ్ నాలుగో అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ , కుంట్లూరు లో నివాసం ఉండే ఎర్రగొల్ల శ్రీనివాస్ నుండి పిర్యాదు వచ్చిందని పిర్యాదు దారు శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు ప్రకారం తనకు (శ్రీనివాస్) పది సంవత్సరాల క్రితం సాయి కుమారి(34),తో వివాహం జరిగిందని మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని హయత్ నగర్ కుంట్లూరు లో నివాసం ఉంటున్నామని తెలిపాడు. తన భార్య సాయి కుమారి గత 9 సంవత్సరాల నుండి రామోజీ ఫిలిం సిటీలో కాల్ సెంటర్ లో పని చేస్తుంది. సోమవారం ఉదయం 6 గంటల షిఫ్ట్ కు రామోజీ ఫిల్మ్ సిటీ బస్సులో ఆఫీస్ కు వెళ్ళింది. తరువాత 9 గంటలకు రామోజీ ఫిల్మ్ సిటీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ నుండి ఫోన్ వచ్చిందని తన భార్య సాయి కుమారి ఈనాడు బిల్డింగ్ నాలుగో అంతస్తు నుండి పడి పోయిందని సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే నేను( శ్రీనివాస్) అర్ ఎఫ్ సి ఆఫీస్ కు వెళ్లి అక్కడి నుండి ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అక్కడ తన భార్య సాయి కుమారి కింద పడి ఉందని మరణించిందని గుర్తించినట్టు తెలిపాడు. గత రెండు రోజుల క్రితం తన భార్య ఆఫీస్ లో పని ఒత్తిడి అధికంగా ఉందని తనకు తెలిపిందని తన భార్యకు ధైర్యంగా ఉండాలని చెప్పానని ఈ రోజు ఇలా జరిగిందని తెలిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గద్దర్ విగ్రహ ప్రతిష్ఠకు అనుమతి ఇవ్వండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ



**వరంగల్, మార్చి 4 (నిఘా న్యూస్):** ప్రజాయుద్ధనౌఖ గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ నాయకులు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాజీపేట, హన్మకొండ, వరంగల్ పట్టణాలలోని యాభైకి పైగా సంఘాలు, సంస్థలతో అనేక సమావేశాలు నిర్వహించామని, హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో గద్దర్ విగ్రహం పెట్టాలని ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారని కలెక్టర్ కు వివరించారు. ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన గొప్ప వాగ్గేయకారుడు గద్దర్ వరంగల్ ఆర్ఈసీలో బిటెక్ చదివాడని, ప్రజల కోసం ఎన్నో పాటలు రాసి ఆలాపించాడని, తెలంగాణ ఉద్యమాన్ని నడిపి రాష్ట్రం సాధించిన నాయకుడు అని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కోండ్ర నర్సింగరావు అన్నారు. గద్దర్ విగ్రహం పెట్టుకోవడం వల్ల హన్మకొండకు గౌరవం వస్తుంది అని మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు అన్నారు. దళితగిరిజన వర్గాల విముక్తి కోసం పనిచేసిన గద్దర్ స్మారకంగా విగ్రహం పెట్టటానికి జిల్లా అధికారగణం తోడ్పాటు నందించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. ఆ తర్వాత గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జీ కమీషనర్ గా వున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు మరో వినతిపత్రం సమర్పించారు. ఇద్దరు కలెక్టర్లు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, విసికె పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, విగ్రహ కమిటీ ట్రెజరర్ చింతం ప్రవీణ్, టీచర్స్ నాయకులు కొమ్ముల బాబు, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, గద్దర్ సాంబయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవోల మహిళా దినోత్సవం




**నాంపల్లి, మార్చి 4 (నిఘా న్యూస్):** టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు గృహకల్ప కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనోరమ స్వామి గౌడ్, డా.కే.బి.సంధ్య, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఈ.ఎస్.ఐ.ఆసుపత్రి, డా.సోమవతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ),షాదన్ మెడికల్ కాలేజ్, అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి సీమ ముజీబ్, కుమారి బి.రేచల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రభుత్వ డెంటల్ కళాశాల, ఆర్. రంజన, సీనియర్ కామ్రేడ్, పీ.వి.జి.రాణి, గజెట్టెడ్ లైబ్రరియన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుజాత, గీత ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ యూనిట్ల మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, జిల్లా మహిళా ఉద్యోగులకు, కార్యవర్గ సభ్యులకు డాక్టర్ ముజీబ్ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మహిళలు అన్ని వర్గాల్లో మరింత సమర్ధవంతంగా పనిచేయగలరని ఆశిస్తూ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మా ఎమ్మెల్యే కనబడటం లేదు



- సమస్యలను పట్టించుకోని కార్పొరేటర్
- ఓట్ల కోసం వచ్చారు ఇప్పుడు పత్తా లేకుండా పోయారు
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్

**రాజేంద్రనగర్, మార్చి 4(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలను ఆరా తీసిన పాపాన పోలేదని అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు జి. బాబురావు పార్టీ నేతలతో కలిసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, జలమండలి జిఎం చంద్రశేఖర్,అలాగే ఇంజనీరింగ్ విభాగం డిఈ,అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ మేరకు శ్రీధర్ మాట్లాడుతూ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు చెప్పిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను మాత్రం ఆరాతీసి పరిష్కరించిన దాఖలాలు లేవని అన్నారు.అంతర్గత డ్రైనేజీ,సిసి రోడ్లు, వెలగని విద్యుత్ దీపాలు,శ్మాశాన వాటికల్లో సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు కాలనీలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నదని విమర్శించారు.కేవలం ఓట్ల కోసమే ప్రజల వద్దకు వస్తారా గెలిచాక ప్రజా సమస్యలు తమరు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ రాజేంద్రనగర్ డివిజన్లోని ప్రతి గల్లీ బస్తీ కాలనీలో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో డివిజన్ పరిధిలో అడుగు పెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## గుడి నిర్మాణంతో...
## భూములు కోల్పోతున్న దళితులు



**భువనగిరి, మార్చి 4(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ పరిధిలో హైదరాబాద్‌కు చెందిన మానేపల్లి వజ్రాల వ్యాపారి గతంలో గ్రామ పరిధిలో గల సీలింగ్ అసైన్ పట్టా భూములను దళితులకు పట్టాలు ఇచ్చినటువంటి భూములను హైదరాబాదుకు చెందిన మానేపల్లి వజ్రాల వ్యాపారి రామారావు అతని కుమారులు కలిసి దళితులకు అసైన్ చేసిన సీలింగ్ పట్టా భూములపై రిలీజియన్ ఎండోమెంట్ ఆక్ట్ ప్రకారం ప్రభుత్వ సంబంధిత అది అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేస్తున్నారు ఈ సీలింగ్ అసైన్మెంట్ పట్టాలు కలిగిన వారికి అన్యాయం జరుగుతుంది. అంతేగాక ప్రొహిబిషన్ అసైన్మెంట్ యాక్ట్ ప్రకారం గతంలో దళితులు జీవనోపాధి కోసం సీలింగ్ పట్టాలు మంజూరు చేసిన వారికి న్యాయం చేయాలని కోరుతున్నాం సర్వేనెంబర్ 61, 62,63,(రైల్వే ట్రాక్) ఎంతవరకు భూమి పోయింది. అదేవిధంగా సర్వేనెంబర్ 64,75,76,86,100, 114,126లో ఎంత ప్రభుత్వం భూమి ఉండెను ఆ భూములు అన్యాకాంతము కాకుండా సమగ్ర సర్వే జరిపి న్యాయం దళిత భూములను పరీక్షించాలని దళిత ఐక్య వేదిక కోరుకుంటుంది. అదేవిధంగా గుడి నిర్మాణంలో భూములు కోల్పోతున్న దళిత కుటుంబాలకు ప్రస్తుత మార్కెట్ ధర కల్పించాలని ఆదుకోవాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com